ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

Entered

ఆగస్టు 15, 2010

మరలిరాని మన సంపద

హ్యాపీ బర్త్‌డే

(2010 ఆగస్టు 15 నుంచి 2010 ఆగస్టు 21 వరకు)

కె. వెన్నెల
4సం॥, ఆగస్టు-2006
స్వరాజ్యం-రాజు
బాగ్‌లింగంపల్లి-హైదరాబాద్

వి. చైత్ర
5సం॥, ఆగస్టు-15
ప్రగతి-రాంరెడ్డి

ఎం.వరుణ్
ఆగస్టు-17
ప్రేమావతి-ఇస్సాకు

నాని
ఆగస్టు-16
సంధ్యారాణి-నాగరాజు
కర్నూలు

ఎస్.రమ్యారెడ్డి
8సం॥, ఆగస్టు-2002
కోటమ్మ-కోటిరెడ్డి
అగ్రహారం-ప్రకాశం

చిన్నారి
9సం॥, ఆగస్టు-2001
మీనాకుమారి-శ్రీనివాసరావు
అమరావతి-గుంటూరు

వై. సంపత్‌కుమార్
8సం॥,ఆగస్టు-19
సుజాత-రత్నం
రామరాజుపల్లి-కడప

శ్రీఅనఘ
3సం॥, ఆగస్టు-16
దుర్గాలక్ష్మి-రామకృష్ణ
సాయిబాబానగర్-హైదరాబాద్

పి. వెన్నెల
6సం॥, ఆగస్టు-2004
సంతోష-లక్ష్మయ్య
బ్రాహ్మణపల్లి-మ॥నగర్

జార్జి గిడియాన్ ఫాల్
1సం॥, ఆగస్టు-15
రేచల్ రేచల్-నరేష్‌కుమార్
శ్రీనివాసనగర్-ఖమ్మం

శ్రీనందన్
ఆగస్టు
అలివేణి-యాదగిరి
కాగజ్‌నగర్-ఆదిలాబాద్

జి. అఖిల్ ఉత్తేజ్
ఆగస్టు-15
పద్మావతి-బాలనాగయ్య
మార్కాపురం-ప్రకాశం

ENTERED

మనలో మాట

ఫ్రీడమ్!



పంద్రాగస్టు వచ్చిందంటే మన సందుగొందుల్లోను దేశభక్తి వరదలై పారుతుంది. అదేంటోగానీ మరుసటిరోజు ఆ దేశభక్తి మచ్చుకైనా కన్పించదు. ఆ ఒక్కరోజు చౌరాస్తాల్లోను పాత పాటలు హోరెత్తిపోతాయి. దేశభక్తి చాటడానికి కొత్తపాటలు లేవుమరి. ఇప్పడు మనకు బోల్డంత ఫ్రీడమ్. ఫ్రీడమ్ అడుగున దేశభక్తి ఎక్కడో కూరుకుపోయింది. ధరల పెంపుకు ఫ్రీడం, సరకుల కల్తీకి ఫ్రీడం, ప్రాజెక్టులు కట్టకుండానే రోడ్లు వేయకుండానే బిల్లులు బొక్కేసే ఫ్రీడం. ఇదంతా దేశీయ ఫ్రీడమ్.

ఇక విదేశీ ఫ్రీడమంటారా! అది మరో పిసరు ఎక్కువే. సొంత ఉప్ప కోసం అప్పడు దండి సత్యాగ్రహం. ఇప్పడు ఎన్ని రకాల విదేశీ ఉప్పలో! మన మార్కెట్‌లోనూ ఫలానా తేదీ నుంచి ఫలానా దేశం ఉప్ప అంటూ వాణిజ్య ప్రకటనలు. అలా మార్కెట్‌కెళ్లామా. ఎన్ని రకాల పళ్లో. మాంచి రంగుతో నిగనిగలాడుతుంటాయి. ధర అడిగితే మాత్రం షాక్ కొడతాయ్. మరి విదేశీ పళ్లు ఆ మాత్రం ధర పలకవా? న్యూజిలాండ్ కివి, వాషింగ్టన్ యాపిల్, కాలిఫోర్నియా ద్రాక్ష, ఆస్ట్రేలియా పియర్, ఇరాన్ ఖర్జూరం...విదేశీ కంపెనీల కూల్‌డ్రింకులు, మంచినీళ్లు...! ఇవి చాలవన్నట్టు కెంటకీలు, సబ్‌వేలు, మెక్‌డొనాల్డులు. ఓహో చెప్పన్న దేశాల రెస్టారెంట్లు. ద్వారం దగ్గర వాల్‌మార్టులు గట్రా వెయిటింగ్. అంతేనా! సైకిళ్లు, స్కూటర్లు, బైకులు, కార్లు, సెల్‌ఫోన్లు, ఫ్రిజ్జులు, వాచ్చీలు, ట్రాక్టర్లు, ఆటోలు, రైళ్లు, విమానాలు ... అన్నింటా స్వదేశీ, విదేశీ ప్రైవేటు కంపెనీలదే పైచేయి. ఆఖరకు అత్యవసర ఔషధాల్లోను అవే ఫస్ట్. విదేశీ కాలేజీలు, యూనివర్శిటీలకు ఎర్రతివాచీలు పరచి మరీ ఆహ్వానాలు. బ్యాంకులు, బీమారంగాల తలుపులు కూడా బార్లా తెరవమంటున్నారు. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు ఇచ్చిన 'ఫ్రీడమ్' పుణ్యమే ఇదంతా.

అన్ని దేశాల్ కమ్మవలెనోయ్
దేశ సరకులను అమ్మవలెనోయ్
జల్దుకొని కళలన్నీ నేర్చుకు
దేశ సరకులు నింపవోయ్ ...

ఇది గురజాడ ప్రభోదించిన దేశభక్తి. మన పెద్దలేమో రివర్స్‌గేర్‌లో బండి నడుపుతున్నారు మరి.

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
కొత్త పుస్తకాలు	...	7
సినిమా కబుర్లు	...	10
తెల్సా	...	12
రుచి	...	13
అట్టమీది కథ	...	14
కథ	...	18
నవ్వుల్ పువ్వుల్	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4
ఆ పుస్తకం ఒక బంధం



తెలుసుకుందామా ... 8
కెమెరా కథ

వికాసం ... 20
వ్యాయామం వాయిదా పడుతోందా!



నిజంగా స్నేహమేరా జీవితం

ఆగస్టు 1 సంచికలో 'దోస్తీకి నజరానా' విషయాలు చదువుతుంటే పాత సినిమాలు నిప్పులాంటి మనిషిలో ఎన్.టి.ఆర్- సత్యనారాయణ, 'ఇద్దరు మిత్రులు'లో నాగేశ్వరరావు డబుల్ రోల్, 'దేవదాసు'లో నాగేశ్వరరావు -పేకేటి శివరాం, 'ప్రాణమిత్రులు' వంటి సినిమాలే కాక హిందీ సినిమా 'మేరా దోస్త్' కూడా గుర్తొచ్చింది. ఏమైనా స్నేహమేరా జీవితం అన్నది నిజం.

ఆచార్య నూతి నారాయణరావు, హైదరాబాద్.

పాత జ్ఞాపకాలను గుర్తుచేసిన స్ఫూర్తి

దరిశి చెంచయ్య గారి ఆత్మకథ 'నేనూ - నాదేశం' చదివి స్ఫూర్తి పొందిన ఆనందాచారి గారి వ్యాసం చదవగానే 22 సంవత్సరా క్రితం చదివిన ఆ పుస్తకంలోని చాలా అంశాలు గుర్తుకొచ్చి తనువు పులకరించింది. 1946-47లో చల్లపల్లి పక్కనే ఉన్న నాదెండ్ల వారి పాలెంలో మహిళా సభ జరిగింది. ఆ సభలో జరిగిన ఆసక్తికరమైన చర్చను వారు ఆపుస్తకంలో రాశారు. ఈ ప్రాంతంలోని తల్లులు తమ కూతుళ్లను కమ్యూనిస్టు యువకులకు ఇచ్చి వివాహం చేయించాలని ప్రయత్నం చేశారట. ఎందుకంటే కమ్యూనిస్టు యువకులు వ్యసనాలకు దూరంగా ఉంటారు. శీలం విషయంలో భార్యలను శంకించరు. ఘోషా పద్ధతి ఒప్పుకోరు. భార్యలు చదువుకొని తమతో సమానంగా వృద్ధికి వచ్చేలా ప్రయత్నిస్తారు. కట్నాల పట్టింపులు లేవు. పిల్లల్ని ఒకరితో ఒకరిని పోల్చకూడదు అని రాసిన వ్యాసం 'పోలిక ఏల?' బాగుంది. తల్లిదండ్రులకు ఇచ్చిన సూచనలు బాగున్నాయి.

డా॥డి.ఆర్.కె. ప్రసాద్, చల్లపల్లి.

ఆలోచింపచేసిన 'ఖూనీ'

పత్రికా రంగంలో నాకు గురుతుల్యులు వెంకట సుబ్బారావు కావూరి రాసిన కథ 'ఖూనీ' ఆలోచింపజేసేదిగా వుంది. మాతృభాష పట్ల ఆయన భావాలు ఈ కథలో ఆవిష్కృతమయ్యాయి. తెలుగు వెలుగుకు పొగ కమ్ముతున్న వేళ అందరమూ కలిసి కట్టుగా కార్యాచరణకు దిగాలని నా ఆకాంక్ష.

కె. నరసింహారావు, పొదిలి.

కేరళ ఆరోగ్య బీమా భేష్

మహిళలు, చట్టసభల్లో దండిగా పెరగాలనడం బాగుంది. వృక్షసౌధం అద్భుతంగా వుంది. తోటకూర వడ కమ్మగా వుంది. కేరళ ఆరోగ్య బీమా పథకం భేషుగ్గా వుంది. వెంకట సుబ్బారావు గడుల నుడికారాలు కాకుండా కథలకు మళ్లుతున్నారా? నవ్వులిచ్చేవారి పేర్లు వేస్తే బాగుంటుంది. చివరి పేజీ నగలు బాగున్నాయి. కలం స్నేహం మరిచినట్లున్నారు.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

మాట నిజమే

స్నేహ సంచిక అట్టమీది కథ 'స్నేహ బంధమూ... ఎంతమధురమూ...' లోని మధురాన్ని చవిచూడగలిగాం. తెల్లా విశేషాలలో ఓక్ వృక్షం మీద కట్టిన భారీ ఇంటి వైనం ఔరా! అనిపించింది. 'దోస్తీకి నజరానా' విశ్లేషణాత్మకంగా వుంది. 'విజేత' పేజీ స్ఫూర్తిదాయకంగా ఉంది. కేరళలో అందరికీ ఆరోగ్యం విషయంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందనిపించింది. కొత్త పుస్తకాల సమాచారం మాకందించడం బాగుంది. సుబ్బారావు గారి 'ఖూనీ' కథ మాకు నచ్చింది. 'బాల నేస్తాలు' పేజీలో 'నేర్చుకుందాం' అంశం చాలా బాగుంది. బార్బీ నగల సౌందర్యం ముచ్చట గొలిపేలా వుంది. తంగిరాల, ఆశారాజు కవితలు సామాజిక స్పృహతో కూడావుండడం గమనార్హం. 'నవ్వుల్ పువ్వుల్' లో ఇంకాస్త జోకులు పేలిస్తే బాగుంటుందనిపించింది. మహిళా స్వాతంత్ర్యం వస్తేనే నిజమైన స్వేచ్ఛన్నది వాస్తవమే. మరి మన పాలకుల హామీలు ఏమౌతాయో? వేచి చూద్దాం.

నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలిసిపురం.

స్నేహం అదుర్స్

ఆదివారం స్నేహలో ప్రచురించిన ఫ్రెండ్షిప్ డే అదుర్స్. స్నేహమేరా జీవితం - స్నేహమేరా శాశ్వతం. జీవితంలో స్నేహితులు లేనివారు వుండరు. కులాలకు మతాలకు, భాషలకు అతీతమైనది స్నేహం. సరదాలు, చిలిపిపనులు, చిన్ననాటి జ్ఞాపకాలకు తీపి గుర్తులకు సాక్షి ఈ ఫ్రెండ్షిప్ డే. వైకుంఠపాళి లాగే ఎదగడానికి తోడ్పడే స్నేహితులు ఒకరో ఇద్దరో వుంటే, కిందికి పడేసే వారు వందల్లో వుంటారు. అందుకే మంచి వారికి వెల్‌కం చెప్పి చెడ్డవారికి గుడ్‌బై చెప్తే మంచిది.

డి.వై.రాజు, గణపవరం.

విలువ తెలుసుకోవాలి

అట్టమీది కథ గా వచ్చిన "స్నేహ బంధమూ... ఎంత మధురమూ..." చాలా బాగుంది. ముఖ్యంగా మీరిచ్చిన తాటిపల్లి గ్రామంలో పోలియోతో బాధ పడిన అఖిల్‌కి వారి మిత్రులు సాయపడిన తీరు అభినందనీయం. వీరిని చూసి పెద్దవారు స్నేహం విలువ తెలుసుకోవాలి.

కామిడి సతీష్‌రెడ్డి, మార్క వెంకటేశ్వర్లు, వరంగల్.

పదుగురికి స్ఫూర్తినిచ్చిన 'నేనూ నాదేశం'

కవర్ స్టోరీ స్నేహబంధం బాగుంది. స్నేహం కంటే విలువైంది లేదు. బాంధవ్యాల మధ్య స్నేహం చాలా అవసరం. స్నేహం మానవీయ కోణం కలిగి వుండాలి. 'నేనూ నాదేశం' దర్శి చెంచయ్య రచన చాలామందికి స్ఫూర్తి కలిగించింది.

టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.

గొప్ప విషయం

స్నేహంలోని మధురిమను, గొప్పదనాన్ని ఎంతో గొప్పగా తెలియజేశారు. పెద్దలు ఎప్పుడూ ఎందుకు మంచి స్నేహం చేయమంటారంటే అది ఎప్పుడూ నీడలా మన వెంటే వుంటుంది కనుక. స్నేహం చేయడం గొప్పకాదు, కష్టసుఖాల్లో కలిసి వుండడమే గొప్ప. మంచి స్నేహాన్ని మధ్యాహ్నపు ఎండతోనూ, చెడు స్నేహాన్ని ఉదయపు ఎండతోనూ పోలుస్తారు. ఉదయం మనతో వచ్చే నీడ మధ్యాహ్నం పన్నెండయ్యేసరికి కనిపించకుండా పోతుంది. అదే మధ్యాహ్నం ఎండ ఇచ్చే నీడ సూర్యాస్తమయమైనా మనతోనే వుంటుంది. స్నేహం కూడా ఎప్పుడూ మనతోనే ఉండాలని కోరుకుందాం.

అనుపోజు సంతోషి నాగరాజు, విజయనగరం.

★

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...
ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...
సులభ సూత్రాలతో
ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

☞ **ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:**

CHENNAI:
044-42121947
హలో: 0-9789099589

లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక మీ పూర్తి పేరు, ఇంటి నెం. ఊరి పేరు, పిన్‌కోడ్‌లను తెలియజేసి రూ.1000/-ల కు వి.పి.పి. ద్వారా పంపమని ఫోన్ ద్వారా తెలపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి కోర్స్ పేకెట్ పొందగలరు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

No.76 (TLCD), Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్, ఫ్రీ సి.డి. మరియు మెమరీ కోర్స్ ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: [ ][ ][ ][ ][ ][ ]

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **KARIMNAGAR:** Vinayaka Degree College, Beside Canara Bank.**Cell:**93924 17745, 90304 55603. ● **SURYAPET:**D.No.2-263/1, Near: Mahatma Gandhi Statue, K.K.Road. **Cell:**92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:**94409 11478.● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex , **Cell:**98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502.**Cell:**98852 81530, 9052180134. ● **NANDIKOTKUR:** D.NO.16-59B,College Road,**Cell:**93904 44252,98494 92298. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384.● **KURNOOL:** **Shop** No.C-45, RMK Plaza,OPP: Kalukura Hotel. **Cell:**99855 01587. ● **DHONE:**Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **HINDUPUR:**II Floor, Karnataka Bank Upstairs, Opp:Parigi Bus Stand, **Cell:**98495 96842,93472 21617● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

కె.వి.ఆర్ ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు **93466 54210** నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

స్ఫూర్తి



-దేవి
ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు.

ఆ పుస్తకం ఒక బంధం

మానవ సంబంధాల్ని, నాగరికతనీ, సంస్కృతీ సాంప్రదాయాల్ని, విలువల్ని గురించి వాదించడానికి 'శేష ప్రశ్న' కమలే బోలెడు తర్కాన్ని ఇస్తుంది. జీవితం పట్ల ఒక దృక్పథాన్ని ఇస్తుంది. సొంతంగా ఆలోచించడానికీ, చదవడానికీ, అనుభవించి అనుభూతించడానికీ ఒక ప్రేరణ ఇస్తుంది.

ఎదురు దెబ్బలకు కుంగిపోకుండా వాస్తవ అనుభవాల ఆధారంగా జీవితాంతం ఎంత తీవ్రమైన నిర్ణయం తీసుకోవడానికైనా జంకకుండా ఉండే శక్తిని ఇస్తుంది కమల.

లొంగి పడి ఉండడం, దేబిరించడం అసభ్యకరం. ఆత్మాభిమానానికి భంగం. ఎవరి కాళ్లపై వారు నిలబడడమే (ఎంత శ్రమ పడినా) గౌరవం అనే జీవిత సూత్రం కమల నుండే నేర్చుకోవాలి.

వెలుతురు గొప్పదే కానీ అది దారిలో కాకుండా కళ్లపై పడితే కళ్లు మిరిమిట్లు గొలిపి బోర్లా పడతాం. కాబట్టి భావజాలం వెలుగు ఎక్కడ పడుతుందో చూసుకోకపోతే హానికరం. కనుకనే మనసులో లేకితనాన్ని, అల్పత్వాన్ని, మలికినీ తొలగించి విశాలం చేసే ఈ 'శేషప్రశ్న' ఒక జీవిత కాలపు బంధం.

పుస్తకం ఒక మధురాస్వాదన. పుస్తకం ఆలోచన. పుస్తకం వీడని నేస్తం. పుస్తకం ఒక అలవాటు, అవసరం. ఒక బలహీనత, ఒక వ్యసనం. స్నేహితులనుకున్నవారంతా అనుమానంతో చూపులు తిప్పుకుని వెలివేసే వేళ పుస్తకం ఓ స్వాంతన. అనుకున్నది సాధించడానికి ఆత్మవిశ్వాసాన్నిచ్చే చారిత్రక ఆశ పుస్తకం... ఎన్ని పుస్తకాలు వచ్చి పలకరించి పరవశింపచేశాయో.. ప్రభావితం చేశాయో...ఎంతమంది రచయితలతో స్నేహం చేసి వారి ఆలోచనల్ని పంచుకుని ఉప్పొంగిపోయానో.. మనిషి ఆలోచనకు మెరుగుపెట్టేందుకు కలం పట్టిన వారందరికీ వ్యక్తిగతంగా రుణపడ్డాను. ఆ రుణం తీర్చలేనిది. ఏది స్ఫూర్తినిచ్చిందో రాయమంటే మిగిలిన పుస్తకాలు గాయపడతాయేమోనని బాధ.

మాంత్రికులూ, రాక్షసులూ, రాజకుమారులూ ఊహల్లోంచి మాయం అయిపోయి డిటెక్టివ్‌లూ, యద్దనపూడి ప్రేమ నవలలు వార పత్రికల్లో పడి కొట్టుకుంటున్న వేళ... బహుశా 8 వ తరగతిలో కావచ్చు "యువ" దొరికింది. అదికూడా పాతది. కనపడిందల్లా చదివేసే అలవాటున అదీ చదివేస్తే... అందులో "చరిత్ర హీనులు" సీరియల్ వచ్చింది. అది మనసుకి గాలం వేసి లాగింది. ఎవరి దగ్గరో యువలో సీరియల్‌గా వచ్చిన శరత్ నవలల్ని బతిమాలి తెచ్చుకుని చదివాను. ఇకనది తొలి చదువులో వలపు.. జీవితాంతం వదలని ప్రేమబంధం.. శరత్‌తో.. అన్నీ చదివేదాకా అన్నం సహించ లేదు.

వీటన్నింటినీ పదే పదే చదివినా 'దేవదాసు'పై ఎందుకో నచ్చని తనం.. కాని అన్నింటిలోకి కలికితురాయి "శేష ప్రశ్న". ఈనవల నేపథ్యం ఆగ్రాలో నివాసం ఏర్పరచుకున్న బెంగాలీల జీవిత చిత్రం. నవల కథానాయకి కమల.

మామూలుగా సాంప్రదాయానికి తలొగ్గి బతికే స్త్రీ పాత్రలకు పూర్తి భిన్నమయిన పాత్ర కమల. కమలకు అన్నింటినీ ప్రశ్నించడం, తర్కించడం అలవాటు. తాజ్‌మహల్ షాజహాన్ సౌందర్య కాంక్షకు చిహ్నం మాత్రమే. అతనికి ముంతాజ్‌పై ప్రేమకు సాక్ష్యం కాదని పూర్తి తార్కికంగా వాదించడంతో ప్రారంభం అవుతుంది కమల పరిచయం. అభిప్రాయాలు ఏర్పాటు చేసుకునే వయసులో పరిచయం అయిన ఈ కమల ఒక బలమైన ముద్రను నాపైన వదిలింది.

కమల తన వాదనలూ, అభిప్రాయాల్లో పూర్తి ఖచ్చితంగా వుంటుంది. కాని ఆప్యాయతలో, స్నేహంలో, సేవలో అంతే పూర్తిగా తనను తాను స్వేచ్ఛగా ఇచ్చేసుకుంటుంది. అభిప్రాయాల్లోనూ, ప్రవర్తనల్లోనూ వుండే భిన్నత్వం సున్నిత భావాలకు ఏ మాత్రం ఆటంకం కాదని నాకు అప్పుడే అర్థం అయింది. అంతే కాదు మగవారి వైపు నుండి ఆలోచించే దృక్పథం గల సమాజంలో స్త్రీల మృదు భావనలనూ, అనుభూతులనూ బలహీనతలుగా పరిగణిస్తారని తెలిసింది. కాబట్టి అంతర్గతంగా మనసు ఏ సౌందర్యాలాపనల్లో జోలలూగినా ఏ ఎత్తిపొడుపు లోతుగా బాధించినా అది వ్యక్తపరిస్తే లోకువ అవుతాం. కాబట్టి ప్రతి చిన్న అంశాన్ని అవకాశంగా తీసుకునే వారున్నప్పుడు కరుకుగా లెక్కలేనట్టు కనపడడం మనుగడకు అవసరం అనిపించింది.

శివనాథుడు కమలను వదిలేసినప్పుడు కమల ఎంత బాధపడినా పైకి మాత్రం మామూలుగా ఉంటుంది. ఆమె దుఃఖంలో కుమిలిపోనందుకు ఆమెను కఠినాత్మురాలు అంటారు. ఇక్కడే ప్రశ్న వస్తుంది. వ్యక్తిగత అనుభూతుల్ని అందరి ముందు పరిచేసి స్వాంతన పొందడమా లేక వాటి తీవ్రతనూ, లోతునూ లోలోపల అనుభవించి వాటితో ఒక అవగాహనకు రావడమా అని.. రెండోదే మెరుగనిపిస్తుంది.

ఏదైనా ఘటనకు కదిలిపోయినప్పుడు కన్నీరు పెడితే 'ఆడవాళ్లూ! ఏడుపూ!!' అంటూ ఎద్దేవా చేసే వాళ్లే.. దృఢంగా వ్యవహరించిన మహిళను ఆడదే కాదంటారు. ఆడదానిగా నిస్సహాయత వల్ల పొందే ఆమోదమూ, సానుభూతి కంటే ద్వంద్వ విలువల్ని నిరాకరించి మనలో మనం వుండడం ఆత్మగౌరవం అని కమల నేర్పిన గొప్పపాఠం.

ఎంత విశ్లేషణా సామర్థ్యం, తెలివి వున్నా ప్రతివారూ తప్పులు చేస్తారు. ఈ తప్పులు రేపటికి గుణపాఠం కావాలి తప్ప నిస్పృహకి తావివ్వకూడదు. ఇంత తర్కశక్తిగల కమల శివనాథుని వంచనకు గురైంది. "హృదయమే సర్వస్వం కాదు. ఆచరణ కూడా అంతే ముఖ్యం. మనసులు కలిసినంత మాత్రాన యుగళగీతం పాడలేం" అంటారు రాజేంద్రుడు ఈ బాంధవ్యం గురించి మాట్లాడుతూ. ఎంత నిజం! మరి కమల ఎందుకు మోసపోయింది? ఎదుటి వ్యక్తిని నమ్మడం వల్ల మోసపోయింది. సాధారణంగా మనకు దగ్గరగా

> **మామూలుగా సాంప్రదాయానికి తలొగ్గి బతికే స్త్రీ పాత్రలకు పూర్తి భిన్నమయిన పాత్ర కమల. కమలకు అన్నింటినీ ప్రశ్నించడం, తర్కించడం అలవాటు. తాజ్‌మహల్ షాజహాన్ సౌందర్య కాంక్షకు చిహ్నం మాత్రమే. అతనికి ముంతాజ్‌పై ప్రేమకు సాక్ష్యం కాదని పూర్తి తార్కికంగా వాదించడంతో ప్రారంభం అవుతుంది కమల పరిచయం.**

వుండేవారిని నమ్ముతాం. వారి ప్రతి మాటని, ప్రతి చర్యని అనుమానించం. ఎందుకంటే స్నేహం, ప్రేమాభిమానాలనే విలువలు నమ్మకంపైనే నిర్మితమవుతాయి. కాని తమ స్వార్థమే పరమార్థంగా ప్రవర్తించే వారు కావాలని నమ్మిస్తారు. ఇలా నమ్మడం మన తెలివి తక్కువగాదు. వారి వంచనా స్వభావంలో భాగం మాత్రమే. కాబట్టి కొన్ని మోసాలు అనుభవించినంత మాత్రాన చివరిదాకా మనల్ని విశ్వసించి తోడు నిలుస్తారనే మిత్రులు కారణాలేమయినా గానీ శత్రువు కంటే బలంగా ప్రాణాంతక గాయాలు చేసిన సందర్భాల్లో మనపై మనకే నమ్మకం సడలిపోతుంది.

అప్పుడే కమల మనకు వెన్నుతట్టి నిలబెడుతుంది. "నీవిట్లా ఎందుకు చేశావు?" అని శివనాథుడిని అడుగుతుంది కమల. తానే జవాబు కూడా చెబుతుంది. "ఎందుకు చేసినా గానీ నీవిట్లా నీచంగా ప్రవర్తించడం వల్ల బంధం తెంచుకోవడానికి ఎక్కువ పెనుగులాట అవసరం లేకపోయింది. నీవు తప్పుకు తిరగడం నాకు గౌరవం. నీ నిజాయితీ లేని తనమే నాకు ఓదార్పు" అంటుంది.

చీటికీ మాటికీ కుంగిపోయేవారిని చూసినా చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు జరిగేతీరు చూసినా "కమలా! కమలా! రా అందర్నీ ఆవహిద్దాం రా" అని మనసు ఆక్రోశిస్తుంది.

గతం ఒక జ్ఞాపకం. వర్తమానం ఒక వాస్తవం. రేపన్నది ఆశ.. ఇది ప్రతిక్షణం, ప్రతిరోజూ నిజం. దీనితో పాటు పయనించాలి. మార్పు జరగాలి. జరుగుతుంది. వద్దన్నా ప్రతిఘటించినా అది తప్పదు. మార్పుతోపాటు మారుతూ ఆశని మోసుకు బతికే వారూ, మార్పుని ఆహ్వానించేవారూ, మార్పు కోసం కృషి చేసేవారూ హాయిగా వుంటారు. తొందరగా ముందుకు సాగుతారు. కాని గతాన్ని వర్తమానంలోకి తెచ్చుకుని దానితో భవిష్యత్తు నిర్మించుకుందామనుకుంటే వారికి మిగిలేది దుఃఖం, నిరాశ. కొద్దికాలానికి ఘనీభవించి పోతారు కూడా. కాని దురదృష్టవశాత్తు "నేనేం మారలేదు" అనడం మనకో అలవాటు. "నీవేం మారలేదు" అనడం ఓ ప్రశంస.

ఈ కమల కన్నా మనకు గతంలో బతికే ఆ వైభవంలో కుమిలి పోయిన 'దేవదాసు' ఆదర్శం మనకు. ఎందుకంటే కమలలోని తుఫానులా చెలరేగిపోయే జీవశక్తిని మనం తట్టుకోలేం. కమల పాత పునాదులపై నిర్మించుకున్న మన భావాల భద్రతను ఛిద్రం చేస్తుంది. కమల మళ్లే సూర్యాస్తమయంలో రేపటి ఉదయం పట్ల ఆశతో ఉండడానికి మన శరీరంలో ప్రతి అణువూ మనం నమ్మినదానికి నిబద్ధమై వుండడం అనివార్యం.

బహుశా కమల నుండి నేను గ్రహించినంతలో ఇదే కీలకం. వయసెంత అయిపోయిందనేది అసలు సమస్యే కాదు. మనసు యవ్వనంలో ఉన్నంతకాలం ఆలోచన నూతనోత్తేజంలో ఉరుకుపెట్టినంత కాలం మళ్లీ మళ్లీ జీవితాన్ని ప్రారంభించవచ్చు. ఒకదారి మూసుకుపోతే వంద కొత్త దారులు అన్వేషించవచ్చు. గత అనుభవాలు నేటికీ ఉపయోగం ఎరువులాగ. శుష్క చిత్రాలు, శూన్య గౌరవాల మధ్యన మిధ్యను ఆశ్రయించి బతుకుతూ జీవితాన్ని వృధా కానీయలేదనే తృప్తి ముఖ్యం. మన విలువలూ, ప్రమాణాలూ, లక్ష్యాలు మనం నిర్దేశించుకోవాలి. వాటిని చేరామో లేదో మనకు తెలుసు.

కొంచెం నిశితంగా గమనించకపోతే కమల వ్యక్తివాది అన్పిస్తుంది. గానీ తన ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా మురికి వాడల్లోనూ, ఇతరుల సేవల్లోనూ గడిపే కమలకు తాను సమాజం రెండు భిన్న అంశాలు కాదు. "ఎవరైతే పొందగలిగారో వారే ఈ సమాజానికి సర్వస్వం అర్పించగలరని" చెపుతుంది కమల. అంతేకాదు... ఏ జాతి ప్రత్యేకతా, విశిష్టతా ఆ జాతికి ఉన్నా అవి మానవుడి కొరకే తప్ప మనిషి ఆ ప్రత్యేకతలు నిలబెట్టడం కోసం బందీ కాకూడదంటుంది.

సంస్కృతి విషయంలో భారతీయ సాంప్రదాయాల గురించి కమల పాత్ర ద్వారా శరత్ గొప్ప చర్చ నడుపుతాడు. ఆ చర్చ నేటికీ అన్వయించదగ్గదే. మంచి ఏ సాంప్రదాయంలో వున్నా నేర్చుకోవాలి. ఒకప్పుడు మంచిదయిన ఆచారం తర్వాత కాలానికి పనికి రాకపోవచ్చు. కొత్తది నేర్చుకోకుండా పాత మూసలోనే తయారవ్వాలనుకోవడం మూర్ఖత్వం అంటుంది కమల. ఛాందసవాదులకు చెంప పెట్టులాంటి వాదనలు ఇవి. అట్లాగే జానపదాలు నవీకరించాలనే చర్చ జరిగినప్పుడు "శేష ప్రశ్న" నాకు చాలా స్పష్టతనిచ్చింది. "మన వారసత్వ సంపదలో పోకుండా ఉండగలిగేది ఎటూ పోదు. మళ్లీ మానవ అవసరాలననుసరించి నూతన రూపంలో, నూతన సౌందర్యంతో, నూతన విలువలతో పునరావిర్భవిస్తుంది". ఒక క్షీణ సంస్కృతి కృత్రిమంగా మన సాంస్కృతిక సంపదను ధ్వంసంచేసి దోచుకుంటున్నప్పుడు ఏంచేయాలి? సాంస్కృతిక దోపిడీకి సాంస్కృతిక ప్రతిఘటనే జవాబు. మన సంస్కృతిలోని సమకాలీనతనూ, సౌందర్యాన్ని నవీన రూపంలో పరిచయం చేయడమే సాంస్కృతిక కార్యకర్తల కర్తవ్యం కదా! అయితే ప్రాచీనమయిన ప్రతిదీ, ప్రజలు ఆమోదించిన ప్రతిదీ ఉన్నతమయిందని కాదనే హెచ్చరికను కూడా జారీ చేసింది ఈ నవల.

అట్లాగే నాగరికత గురించి, కోశాంబి చేసిన విశ్లేషణకు దగ్గరగా వుండే వాక్యాలు ఇందులో కనపడతాయి. తల్లిదండ్రులు బిడ్డలకు నిర్ణయాలు చేసుకోవడంలో ఎటువంటి సహకారం ఇవ్వాలి. వారు తప్పు చేస్తే ఏంచేయాలో చాలా వివరంగా వుంటుంది. బాలల రంగస్థలం నడిపే ఎవరయినా పిల్లల స్వభావం అర్థం చేసుకోవాలంటే శరత్ నవలలు చదివి తీరాలి.

స్త్రీ పురుష సంబంధాలు గాలీ వెలుతురు లాగా సహజం అయిపోవాలి అంటుంది కమల. అంటే ఏమిటి? జంతువుల్లాగా వావీ వరుసలు లేకుండానా? అని విమర్శకులు ధ్వజమెత్తారట ఆకాలంలో. కాని నవలా కథనంలో కమల కోరుకునేది అది కాదని స్పష్టంగా తెలుస్తుంది. పీడనలూ, ఒత్తిళ్లూ లేకుండా ప్రేమబంధంలో బతికే సమ సంబంధాల్ని కమల కలగంటుంది. ఈ వాక్యంపై పదే పదే ఆలోచించాల్సి వచ్చింది. "ఆస్తి లాగే ఆడదాన్ని కూడా అందరికీ పంచేస్తారు కమ్యూనిస్టులు" అనే దుష్ప్రచారం లోతులు అర్థం చేసుకోవాల్సి వచ్చింది. కమ్యూనిస్టులూ కమలా ఇద్దరూ కూడా స్త్రీని మనిషిగా చూస్తారు తప్ప ఆస్తిగా కాదనేది నూతన లోకపు నిర్మాణంలో స్త్రీ యోధురాలే కానీ వస్తువుగాదనేది తెలియడానికి చాలా దూరం ప్రయాణించాల్సి వచ్చింది.

మానవ సంబంధాల్ని, నాగరికతనీ, సంస్కృతీ సాంప్రదాయాల్ని, విలువల్ని గురించి వాదించడానికి 'శేష ప్రశ్న' కమలే బోలెడు తర్కాన్ని ఇస్తుంది. జీవితం పట్ల ఒక దృక్పథాన్ని ఇస్తుంది. సొంతంగా ఆలోచించడానికీ, చదవడానికీ, అనుభవించి అనుభూతించడానికీ ఒక ప్రేరణ ఇస్తుంది.

ఎదురు దెబ్బలకు కుంగిపోకుండా వాస్తవ అనుభవాల ఆధారంగా జీవితాంతం ఎంత తీవ్రమైన నిర్ణయం తీసుకోవడానికైనా జంకకుండా ఉండే శక్తిని ఇస్తుంది కమల.

లొంగి పడి ఉండడం, దేబిరించడం అసహ్యకరం. ఆత్మాభిమానానికి భంగం. ఎవరి కాళ్లపై వారు నిలబడడమే (ఎంత శ్రమ పడినా) గౌరవం అనే జీవిత సూత్రం కమల నుండే నేర్చుకోవాలి.

వెలుతురు గొప్పదే కానీ అది దారిలో కాకుండా కళ్లపై పడితే కళ్లు మిరిమిట్లు గొలిపి బోర్లా పడతాం. కాబట్టి భావజాలం వెలుగు ఎక్కడ పడుతుందో చూసుకోకపోతే హానికరం. కనుకనే మనసులో లేకితనాన్ని అల్పత్వాన్ని, మలికినీ తొలగించి విశాలం చేసే ఈ 'శేషప్రశ్న' ఒక జీవిత కాలపు బంధం.

★

స్వా(హా)తంత్రం!

బ్రాందీయిజమే నేటి గాంధీయిజం!
కేపిటలిస్ట్ బురఖాలో ఖద్దర్ చరఖా!
ఫ్యాక్షనిస్టులపాలైన గ్రామస్వరాజ్యం!
సత్యాగ్రహుల స్థానే కాంట్రాక్టర్లు! విదేశీబాబులు!
వనిని, గనిని, అవనిని, తొలిచి తినే
తిమింగలాలు... శాసనకర్తలైరి నేడు
నాటి యువత వందేమాతరం అంటే!
నేటి యువత మందేమాతరం అంటోంది
సామాన్యులకు సు'రాజ్యం'!
శ్రీమంతులకు స్వా(హా)రాజ్యం!
అరవదేండ్ల స్వాతంత్ర్యం!
అన్నార్తుల 'వైకుంఠం'!
సోషలిస్ట్ జపఫలం!
స్వార్థపరుల వైభోగం!
నాడు దేశాన్ని తెల్లవాడొక్కడే
దోచేస్తే నేడు 'బహుళ'జాతి కంపెనీలు
వరల్డ్‌బ్యాంక్, అమెరికా, ఒకరేమిటి?
ప్రభుత్వమే ప్రవేట్ లిమిటెడ్‌గా మారింది
ఏ దేశ 'ఆదేశాలు' పాటించని
స్వేచ్ఛా స్వతంత్ర భారతికై సమరం సాగించాలి!
అర్ధరాత్రి స్వాతంత్ర్య దినోత్సవం సాక్షిగా
జనతా ప్రజాతంత్రంకై పోరాటం సాగించాలి!

- తంగిరాల చక్రవర్తి

చూడాలనే ఆశ



ఏవేవో చూడాలనే
పెద్ద పెద్ద ఆశలలో మునిగే
బాల్యం ఊహలలోకి
జారింది
ఉన్న వాటితో వేగలేక
విడిచిపోలేని యవ్వనం
గానుగెద్దులా రాత్రి పగలు
చుట్టూ
చేవ వుండి సహకారం లేక
సత్తువుండి పనులు లేక
ఆగిపోతున్న యువ
ప్రపంచం
వివేకానందుని కలలు
శ్రీరాముని పాలనలు
చూడాలని వుంది
ప్రజాస్వామ్య దేశాలలో
తెలివున్నా బంధుప్రీతి ఊబిలో
పాలకులు, అధికారులు
స్వార్థానికి పట్టం గడుతున్నారే!
ఏమిచేయలేక నిస్సహాయ వలలో
చిక్కి
చేతులు గొంతు పైకెత్తి
అర్థించడం కాదు కావలసింది
ధైర్యంగా నిలిచి తనలాంటి వారిని
కలుపుకొని సాగే నదిలా...
స్థిర సంకల్పంతో నడవాలి ముందుకు
అందరికి పనులు కల్పించుకుంటూ
సుఖశాంతులు పంచే రాజ్యం
సాకారం చేయగలదా? యువత

- పెందోట
వెంకటేశ్వర్లు

కావాల్సిందే

అర్థం కావాలి
ఇక్కడేం జరుగుతుందో ఆలోచించాలి
నిర్భయంగా ప్రదర్శించే తెగువ కావాలి
అర్థం కావాలి
కొంతైనా నేర్చుకోవాలి
అధ్యయనం చేయాలి
ఈ ప్రపంచం నీకు తెలియాలంటే
ఇక్కడ జనాన్ని
జన సమస్త క్రియల్ని పరికించాలి
లోకమంతా కలిదిరగాలి
కలలు గనాలి కలలు పంచాలి
కన్నీళ్లను చదవాలి
చెమటను ప్రేమించాలి
రక్తమూ - కన్నీళ్లు కలగలసిన స్వేదాన్ని కౌగిలించాలి
స్వేచ్ఛను భూమ్యాకాశాలుగా ఆహ్వానించాలి
స్వేచ్ఛలేని తనాన్ని ప్రశ్నించాలి
నువ్వే ఒక నిలువెత్తు ప్రశ్నగా మొలకెత్తాలి
నీకు తెలియకుండా
నిన్ను ఆవరించివున్న హింసను నిలదియ్యాలి
నీ వెనుక పొంచివున్న ప్రమాదాన్ని పసిగట్టాలి
నిన్నావహించివున్న గ్లోబల్ ని గుర్తించాలి
చెరసాలను ధ్వంసం చెయ్యాలి
మరణాన్ని ఉరితియ్యాలి
ప్రశ్నించడాన్ని నిషేధించిన



మేకవన్నె పులుల్ని అంతమొందించాలి
శిలువలేసి ముళ్లదారుల్లో నడిపించే
అధికార పీఠాల్ని బలిపీఠమెక్కించాలి
దేశాన్ని వాళ్ల ముడ్డికింద పీటను చేసి
మనల్ని వేటాడుతున్న
వికృత రూపాల్ని చీల్చిచెండాడే
విల్లంబుల్ని అధ్యయనం చెయ్యాలి
జీవితమే నిషేధమైన చోట
ఆశయాన్ని ఆయుధంగా ప్రేమించాలి
అక్షరాన్ని ఆయుధంగా కలగనాలి
సాయుధమైన అక్షరాల్ని అధ్యయం జెయ్యాలి
ఒక్క మనిషిని ప్రేమించడానికి
ఇంత అర్థం కావాలి
అర్థవంతమైన చరిత్రగా మారాలి
విషాదం పొంచివున్న
సమస్త చీకటి కుట్రల విషపు గాలుల్ని
సకల వేషాలకు మోసాలకు
డాబూ దర్పంగా కులుకుతున్న డాలర్ కలల్ని
బదాబదలు చేసి
మానవ సంస్కృతిని నిర్మించాలి
మనిషిని అధ్యయనం జేయాలి
మానవ శ్రమను బతికించాలి
మనిషిని కలగనాలి

-శిఖా ఆకాష్

కొత్త పుస్తకాలు

అనుపమాన కథారూపకాలు



అనుపమాన కథారూపకాలు
రచయిత : ఛాయరాజ్
పేజీలు : 100, వెల : 50-/
ప్రతులకు : విశాలాంధ్ర, నవోదయ, నవోదయా బుక్‌హౌస్, నడుస్తున్న చరిత్ర, మాచవరం, విజయవాడ.
ఛాయరాజ్, గుజరాతిపేట, శ్రీకాకుళం - 532005

స్థానిక మాండలికంలో మట్టి పరిమళాలతో, గ్రామీణ వ్యవసాయ రైతాంగ భాషను, నుడినీ, నానుడినీ పట్టుకుని నాటక రూపంలో కథలను కథారూపాలుగా.. ఛాయరాజ్ ఈ పుస్తకం రాశారు. ఉపాధ్యాయ, నడుస్తున్న చరిత్ర, లాంటి పత్రికల్లో ప్రచురణైన కథారూపకాలు ఇవి. సంక్రాంతి చుట్టరికాలు, ఉగాది, ఇంగ్లీషు మీడియం, ఇంగిలీసు మోజు, తొలకరి పలకరింపులు, స్వర్గయాతన, చదువు- సంస్కారం, ఆశ, ఏంటి కత?, అనుపమాన అనే పది కథాంశాలు (నాటకీకరణలో) ఉన్నాయి ఈ పుస్తకంలో.. ఛాయరాజ్‌గారు కథల్లో పాత్రల్నే కాదు, కథా ప్రక్రియ చేత నృత్యం చేయించి కదిలించారు. చాలాచోట్ల కవిత్వ లక్షణాలు, నాటకీకరణ (డైలాగ్స్) పద్ధతులు... ప్రతి కథపై ఆసక్తి పెంచుతాయి. ఆంధ్ర శాతవాహన రాజుల్లో ఆద్యుడైన శ్రీముఖుని కుమారుడైన శాతకర్ణి, త్రణకాయిరో (అంగీయ మహారథి) కుమార్తె నాగనికను వివాహమాడి రాజ్య విస్తరణకు పూనుకున్నాడు శాతకర్ణి. కాంతేయుడితో జరిగిన భీకరమైన యుద్ధం శాతకర్ణి, నాగనిక ల సంభాషణలు ఆసక్తి కలిగిస్తాయి. (పేజీ94) ఏంటి కత? కథలో స్వతంత్ర పాత్ర, కృష్ణమూర్తి పాత్రలు..స్త్రీ పురుష సంబంధాలను (దాంపత్య) చక్కగా విశ్లేషించిన తీరు "జీనోమ్" శాస్త్రజ్ఞానంపై చర్చ బాగున్నాయి. స్వతంత్రతో విడాకులు తర్వాత కృష్ణమూర్తి పూనేలో సాఫ్టువేరు ఇంజనీరు. శాంతికుమారిని పెళ్లాడడం.. కథా గమన వేగం పెంచినట్లు వుంది. గ్రామీణ వ్యవసాయ రైతుకూలీల పక్షం వహిస్తూ సామ్రాజ్య వాదాన్ని ద్వేషిస్తూ.. భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడేలా (పాఠకులు) కథాకథనం అంత స్వంతంగా కనిపిస్తుంది. కష్టజీవుల భాషాశబ్దాలకు కొత్త లిపి కావాలి. పరిమిత లిపి జ్ఞానంతో అపరిమిత శబ్దరుచులను శిల్పించలేం. ప్రజల మధ్య నుండి వచ్చే రచనలను కాగితాలపైకెక్కించలేమేమో! తెలుగు భాష వివిధ ప్రదేశాలలోని శ్రమజీవన సంస్కృతిలో మిగిలిపోయి వుంది. అనే ఆలోచనా దిశగా జనపక్షం వహించే సాహిత్యం ఛాయరాజ్ సృష్టించాలని ఆశిద్దాం!

- తంగిరాల చక్రవర్తి

మూడో అందం

మూడో అందం
(కథాసంపుటి)
రచయిత :గోటేటి లలితా శేఖర్
పేజీలు : 143, వెల : 90/-
ప్రతులకు : రచయిత్రి పేరుతో
5-87-40, నాయక్ హోటల్ సెంటర్
లక్ష్మీపురం, మెయిన్‌రోడ్,
గుంటూర్-7
సెల్ : 9394793321



డా॥రెంటాల వెంకటేశ్వరావు, పెనుగొండ లక్ష్మీనారాయణ గార్లు ముందుమాట రాసిన ఈ కథా సంపుటిలో రచయిత్రి 1994 నుండి 2009 దాకా రాసి... వివిధ పత్రికల్లో ప్రచురణైన 17 కథల్ని సంపుటిగా ప్రచురించారు.

అచ్చమైన తెలుగు సినిమా(1970లలో వచ్చే)లా 'మూడో అందం' కథ వుంది. కల్పనా, విక్టర్ .... పాత్రల చిత్రణ... హై సొసైటీ... విమాన ప్రయాణాలు... వగైరా... సాధారణ కథే. అలాగే చివరి కథ 'అ.దు.అ' చింతామణి కథ, రచయితలపై వ్యంగ్యంగా రాసినది... కవులు...కథకులు.. వస్తు స్వీకరణలోనే కాక... శిల్ప వైవిధ్యాన్ని ప్రదర్శించాలి. ఉబుసుపోక కాలక్షేపానికి కథలు రాస్తే అవి తేలిపోతాయి. నిలబడవు సరికదా చరిత్ర పట్టించుకోదు. నూరేళ్ల విశిష్ట చరిత్ర కలిగిన తెలుగు కథానిక నేడు చాలా పేలవంగా వుంటున్నది. ఈ సంపుటిలో 'పిట్టకథ' చాలా మంచి కథ. కొండపైకి చేరిన పిట్టకు... కిందకు చూస్తే సెలయేరు ఎత్తు లోయలు కనిపిస్తాయి. ఆశ్రయమిచ్చిన కొండను వీడి అందుకోలేని వాటిని ఆశించి, ప్రయత్నించి విఫలమై తిరిగి ఆ కొండపైకే చేరిన పిట్టకు పెద్ద సెలయేరు చిన్న నీటిపాయగా కనిపిస్తుంది. మానవునికి అన్వయించుకోవాల్సిన కథ. పునఃసమీక్ష. ఆత్మ విమర్శ. వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం చెప్పే... మంచి నీతి కథ... పంచతంత్రకథా క్రమాన్ని ఎత్తుగడలా రచయిత్రి తీసుకొన్నట్లు అనిపిస్తుంది. వరకట్న రాయుళ్లనుండి పారిజాతాల్లాంటి అమ్మాయిలను వాళ్ల తల్లిదండ్రులు కాపాడుకోవాల్సిన వైనాన్ని.... పందికొక్కుల నుండి (వరులు) పారిజాతాల రక్షణ తెల్పే కథ "పారిజాతం - పందికొక్కు" కథ బాగుంది.

"మిగిలిందెంత?" ఆమె - నీకూ తెల్సు", "మార్గదర్శి" కథలు... చాలా బాగున్నాయి. వ్యంగ్య కథాంశాలు... వ్యవస్థపై సంధించిన బాణాలుగా భావించాలి. కథల్లో అట్టడుగు వర్గాల కథలు.. గాథలు.. చెప్పాలి. నూటికి 80 శాతం పేదలున్న వేద భూమి ఇది.శ్రీశ్రీ అన్నట్లు కుమ్మరి కొలిమి చక్రం, సాలెల మగ్గం.. కథా వస్తువులు చేయాలి. చూపాలి. ఆదిశగా లలితా శేఖర్ గారు మరిన్ని మంచి కథలు వారి లేఖిని నుండి రావాలని ఆశిద్దాం.

- ప్రసన్నకుమారి

తెలుసుకుందామా...

కెమెరా కథ

ఒకప్పుడు ఫొటో దిగడమన్నా...తియ్యడమన్నా...పెద్ద తతంగం. "పెద్దలు" మాత్రమే ఫొటో దిగేవారు. తర్వాత్తర్వాత మెల్లగా అందరికీ ఫొటోలు అందుబాటులోకి వచ్చేశాయి. ఇప్పుడో! ఏ శుభకార్యంలో చూచినా పదిమందికి తగ్గకుండా ఫొటోలు తీస్తూ కనిపిస్తారు. సొంత కెమెరాలు కావచ్చు, సెల్‌ఫోన్ కెమెరాలు కావచ్చు. ఏదో ఒకటి తమవారిని ఫొటోలు తీసి తృప్తిపడుతుంటారు. తర్వాత సీడీలు చేసుకుని చూసుకుని తృప్తి పడుతుంటారు. ఈనెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా... కెమెరా ఎప్పుడు ఎలా పుట్టిందో! ఎలా దినదినాభివృద్ధి చెందిందో!! ఈవారం తెల్సుకుందాం.

-పి. దశరథకుమార్, ఎఆర్‌పిఎస్.

కళలన్నింటిలోకి చిత్రకళ అతి ప్రాచీనమైనది. ఆదిమ మానవుడు గుహల్లో తలదాచుకున్న కాలంనాడు, వేటకు వెళ్లేముందు తను వేటాడదలచుకున్న జంతువును రాతి పొడులతో చెట్ల ఆకుల పసర్లతో మిశ్రమం చేసి గుహలలో ముప్పై వేల సంవత్సరాల నాడు చిత్రించుకున్న చిత్రాలు స్పెయిన్‌లో ఆల్టోదరారా గుహలలోను, ఇంచుమించుగా అదేకాలంనాటి మన మధ్య భారత్‌లోని సింఘనపూర్ హోషంగాబాద్‌ల గుహలలో జంతువుల బొమ్మలు ఉన్నట్లు చరిత్ర కారులు చెబుతున్నారు.

ప్రకృతిలోని అందమైన దృశ్యాలను చిత్రీకరించడానికి చిత్రకారులు ఆయా ప్రదేశాలలో తిరుగుతూ దృశ్యం నచ్చిన చోటే టెంట్లు వేసుకొని రోజుల తరబడి పెయింటింగ్ చేస్తుండేవారు. తలవని తలంపుగా వారు నివసిస్తున్న గదిలాంటి టెంటుకు చిన్న రంధ్రం పడింది. ఆ రంధ్రం ఎప్పుడు ఎలా పడిందో వారు గమనించలేదు కాని ఆ రంధ్రం నుండి బయటి దృశ్యం చీకటిగదిలా ఉన్న ఆటెంటులోకి తలకిందులుగా దృశ్యం అంతా స్పష్టంగా కనిపించింది. అది చూసిన చిత్రకారులు ఆశ్చర్యపడ్డారు. ఒక అద్భుతాన్ని కనుగొన్నట్లు సంబరపడి తమ వాళ్లందరికీ బయటి దృశ్యాన్ని చీకటిగదిలో చూపిస్తామని చెప్పారు. క్రమంగా తమకు నచ్చిన దృశ్యాలను ఆయా ప్రదేశాలలో టెంట్లు వేసుకుని రంధ్రం ద్వారా ప్రసరించే దృశ్యాన్ని తెల్లని గుడ్డపై సులభంగా స్కెచ్ వేసుకుని రంగులతో చిత్రించుకునేవారు. ఇలా చిత్రకళ నుండి ఛాయా చిత్రకళలోకి పరివర్తన 16 వ శతాబ్దంలో ప్రారంభమైనది.

మొట్టమొదట లియోనార్డో డావెన్సీ 1559వ సంవత్సరంలో రైలుపెట్టె అంత చీకటిగదిని కెమెరాగా రూపకల్పన చేశాడు.

కెమెరా అంటే మూయబడిన గది. కాంతి లోపలకు ప్రవేశించడానికి సన్నని రంధ్రం లేక లెన్స్ ద్వారా లోనికి ప్రవేశించే కాంతిని సూక్ష్మ గ్రాహికమైన ఫిల్మ్ గ్రహించటంతో ఏర్పడిన చిత్రాన్ని ఛాయాగ్రహం అంటారు. దీన్నే ఇంగ్లీషులో ఫొటోగ్రఫీ అంటారు.

సూర్యుని నుండి ప్రసరించే వెలుతురు కిరణాల రూపంలో కొన్ని కోట్లమైళ్లు ప్రసరిస్తుంది. కాంతి కిరణాలు సూటిగా మాత్రమే ప్రయాణిస్తాయి కనుక వాటికి ఏదైనా అడ్డుతగిలి నప్పుడు ఏర్పడే చీకటి వెలుగుల సమన్వయమే ఛాయ. అటువంటి ఛాయను గ్రహించటమే ఛాయాగ్రహము లేక ఫొటోగ్రఫీ అంటారు.

ఒక చీకటి గది కిటికీకి రూపాయి బిళ్లంత రంధ్రం చేసి ఒక భూతద్దాన్ని అమర్చి ఎదురుగా తెల్లటి గుడ్డతెర కట్టినప్పుడు బయటిదృశ్యం తలక్రిందులుగా, స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సూత్రం పైనే కెమెరాను కెప్లర్ అనే శాస్త్రజ్ఞుడు కనిపెట్టాడు. దానినే కెమెరా అబ్స్క్యూరా అని పిలిచేవారు.

మరి కొంతకాలానికి 1727 లో జె.హెచ్ ష్క్యుల్జ్ మరియు 1757 లో బెకారియస్ కాంతికిరణాల వల్ల సిల్వర్ నైట్రేట్‌లో కలిగే మార్పులను గమనించారు. వీరు దృశ్యాలను చూపించగలిగారు కాని ఆ దృశ్యం కొద్ది క్షణాలలోనే మారిపోయింది. తర్వాత 1816వ సంవత్సరంలో నైసపోర్ డినైప్సీ మొట్టమొదటి ఫొటోగ్రఫీ కెమెరా అబ్స్క్యూరా తయారు చేశాడు. దాన్ని ఉపయోగించి సిల్వర్ నైట్రేట్ లాంటి రసాయనాలు పూసిన కాగితంపై నెగెటివ్ చిత్రాలను విజయవంతంగా తీయగలిగాడు. కానీ గంటలకొలది కాంతి ప్రసరింప చేయాల్సి వచ్చేది. 16 వ శతాబ్దం నుండి భూతద్దం అమర్చిన చీకటిగదిలోకి



అబ్స్క్యూరా


డూప్లెక్స్ కెమెరా

18 వ శతాబ్దపు కెమెరా


ప్రకృతి దృశ్యాలను స్పష్టంగా చూపగలిగినప్పటికీ 1816 వరకు ప్రతి రూపాల్ని చిత్రాలుగా రూపొందించబడలేదు. అందుకనే నైసెఫోర్ డినెప్సీ ప్రథమ ఫొటోగ్రఫీ నిర్మాత అంటారు. డినెప్సీ మరణించాక ఫ్రాన్స్‌కి చెందిన డాగురే అనే శాస్త్రజ్ఞుని నిర్విరామ కృషి ఫలితంగా పెద్ద గదంత కెమెరా నుండి చిన్నబాక్స్ లాంటి కెమెరా రూపొందింది. దానికి డాగురేటైపు కెమెరా అని ఫ్రాన్స్ వారు పేరు పెట్టారు. దాంతో విజయవంతంగా ఫోటోలు కూడా తీశారు.

1939 ఆగస్టు 19వ తేదీన ఫ్రాన్స్‌లో అకాడమీ ఆఫ్ సైన్సెస్ మరియు అకాడమీ బ్యూరో ఆఫ్ ఆర్ట్స్ అనే రెండు సంస్థలు ఆ కెమెరాకు గుర్తింపునిచ్చినాయి. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 19వ తేదీన ఫొటోగ్రఫీడేగా అభిమానులంతా ఉత్సవాలు జరుపుకొంటున్నారు. మనదేశంలో థాకరే కంపెనీవారు 1940లోనే ఇంపోర్టెడ్ కెమెరాలు అమ్మబడునని ప్రచారం చేశారు. మనదేశంలో దీనిని 'ఫీల్డ్ కెమెరా' అని పిల్చేవారు. ఈ కెమెరాతో ఔట్‌డోర్‌లో పెద్దపెద్ద గ్రూప్ ఫొటోలు తీసేవారు. ఎంతసైజు ఫోటో తీయాలంటే అంతేసైజు నెగెటివ్‌తో ఎక్స్‌పోజ్ చేసేవారు. లెన్స్‌కు ముందు క్యాప్ మాత్రమే ఉండేది. డయాఫ్రంకు రంధ్రాలు గల బిళ్లలను పయోగించేవారు. ఏ లైటుకు ఎంత సమయం ఇవ్వాలో ఏసైజు రంధ్రం బిళ్ళ వేయాలో బుర్రనుపయోగించి క్యాప్ తీసి పెట్టేవారు. క్రమంగా టెక్నాలజీలో మార్పు వచ్చింది. ముందు షటర్‌లెన్స్ ద్వారా బటన్ నొక్కగానే అపార్చర్ షటర్ వాటంతట అవే పనిచేసుకునేవి. కెమెరాలలో ఔత్సాహికులకు అందుబాటులో ఉండే బాక్స్ కెమెరా, ఫోల్డింగ్ కెమెరా, రిఫ్లెక్స్ కెమెరా, మీనియేచర్ కెమెరా, స్టీరియో కెమెరా, ఆస్ట్రోనమిక్ కెమెరా, పెనారమిక్ కెమెరా, రేడియోగ్రాఫిక్ ఎక్స్‌రే కెమెరా, పొలారాయిడ్ కెమెరా ఇలా ఎన్నో... స్టూడియోకు సంబంధించిన నైకా క్యానన్ మినోల్టా, రోలీకార్డ్, రోలీఫ్లెక్స్, లైకా మొదలైన కెమెరాలు. లెన్స్‌లలో మ్యాక్రో, మైక్రో, టెలీ, వైడ్, జూం.. రకరకాల కంపెనీలవి అందరికీ అందుబాటులోకి వచ్చాయి.

పూర్వకాలంలో రాత్రిపూట ఫొటో తీయడానికి ఫ్లాష్‌లైట్ ఎఫెక్ట్‌కోసం 1915 నాడు మతాబులాంటి చిచ్చుబుడ్డిని వెలిగించి ఆకాంతిలో కెమెరాక్యాప్ తీసి మూసేవారు. అప్పట్లో ఫిల్మ్ వేగం చాలా తక్కువగా ఉండటంవల్ల అలా చేసేవారు. ఆ తర్వాత 1925 నాటికి ఫ్లాష్ బల్బులు మార్కెట్‌లోకి వచ్చాయి. ప్రతి ఒక్క ఫొటోకి ఒక బల్బు కాలిపోయేది. 1930-35లో ఎలక్ట్రానిక్ ఫ్లాష్‌లు వెలిశాయి.

17వ శతాబ్దపు తొలి కెమెరా



ఇవి షెల్స్‌లతో పనిచేసేవి. ఇంకా ఆధునికమైన థైరిస్టార్ ఫ్లాష్‌గన్‌లు కూడా మార్కెట్‌లోకి వచ్చాయి. వీటికి సెన్సార్ ఉంటుంది. అవసరం మేరకే కాంతిని ఉపయోగించుకుని మిగతాది స్టాక్‌లో ఉంచుతుంది. ఒక ఫ్లాష్ ఫైర్ కాగానే స్లేవియా ద్వారా ఒకేసారి ఎన్ని ఫ్లాష్‌లయినా వెలుగుతాయి.

నేను 1952లో సరదాగా బాక్స్ కెమెరాతో ఫోటోలు తీసినప్పటికి ఫొటోగ్రఫీలో శిక్షణ పొంది వృత్తిగా ఔట్‌డోర్ ఫొటోగ్రఫీని ప్రారంభించింది 1960 నుండి. ఆ రోజులలో జనం స్టిల్ ఫొటోగ్రఫీ అంటే తెగ మోజుపడేవారు. ఒకే వ్యక్తి ఇద్దరుగా వేరువేరు డ్రెస్సులలో షేక్ హ్యాండ్ ఇచ్చుకోవడం, భుజాలపై చేతులు వేసుకోవడం లాంటి చిత్రాలు తీసిన ఫొటోగ్రాఫర్లను పొగిడేవారు.

1966 తర్వాత ట్రిక్ ఫొటోగ్రఫీపై దృష్టిని సారించాను. డార్క్‌రూంలో ప్రింటింగ్‌పై చాలా కాలం ప్రాక్టీస్ చేసి ట్రిక్స్ చేసినప్పటికి నెగెటివ్‌పై తీసినంత క్లారిటీ కనిపించేదికాదు. ఎలాగైనా నేరుగా నెగెటివ్‌పై తీయాలని ప్రయత్నించాను. పెద్దపెద్ద టౌన్‌లలో ఒకరిద్దరు మాత్రమే ఇలాంటి ట్రిక్స్ చేసి బాగా సంపాదించేవారు. వారినడిగితే ఆ ట్రిక్స్ ఏంటో చెప్పేవారు కాదు. రహస్యంగా వుంచేవారు. ప్రాంతీయ భాషల్లో ముఖ్యంగా తెలుగులో ఫొటోగ్రఫీ గురించి ఆనాడు అంతగా పుస్తకాలేవీ రాలేదు. 1967లో హైద్రాబాద్ కోఠీ సెంటర్ ప్లాట్‌ఫాంపై పాత పుస్తకాలమ్మే వాళ్లదగ్గర ఒక పాత పుస్తకం దొరికింది. వెంటనే మూడు రూపాయిలు ఇచ్చి కొన్నాను. అదే 'ది సీక్రెట్ ఆఫ్ ట్రిక్స్ ఫొటోగ్రఫీ' పుస్తకం. 1937 సంవత్సరంలో జర్మనీ భాష నుండి ఇంగ్లీషులోకి అనువాదం చేయబడినది. ఫొటోగ్రఫీకి సంబంధించి అనేక ట్రిక్కుల రహస్యాలను చాలా వివరంగా, ఎలా చేయాలో ఫొటోలతో విడమరచి చెప్పారు. ఆనాడు నాకు ఆ పుస్తకం దొరకడం అదృష్టంగా భావించాను. దాన్నొక స్ఫూర్తిగా తీసుకుని కొన్నాళ్ళు రాత్రీ పగలు అనకుండా డార్క్‌రూం లో ప్రాక్టీస్ చేశాను. ఏట్రిక్కునైనా అవలీలగా తీయగలనని ఆత్మవిశ్వాసమేర్పడినది. ముందుగా కొందరు మిత్రుల ఫొటోలు తీసి చూసుకున్నాను. అంతే ఇక ట్రిక్ ఫొటోలు దిగాలంటే రవిస్టూడియోకు వెళ్లాల్సిందనే ప్రచారం మొదలైనది. నా జీవితంలో ఊహించని విధంగా అభివృద్ధి చెందడానికి ఆ పుస్తకం నాకెంతో ఉపయోగపడింది.

ఈనాడు సైన్స్ టెక్నాలజీ ఊహకందని విధంగా అభివృద్ధి చెందింది. ఆర్ట్ మాత్రం కనుమరుగైనా కట్ ఫిల్ములు వాడే ఫీల్డ్ కెమెరాలు, 120 ఫిల్ములు వాడే ట్విన్‌లెన్స్ కెమెరాలు అంటే ఎలా వుంటాయో ఈ తరానికి తెలీకుండా పోయింది. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ వాయువేగంగా దూసుకొచ్చింది. ఫిల్మ్‌ఫీల్డ్ నుండి స్టిల్‌ఫొటోగ్రఫీ వరకు అంతా డిజిటల్ మయమైపోయింది. అరచేతిలో వైకుంఠంలా సెల్‌ఫోనులోకే సర్వం వచ్చేసింది. ★



పాత కెమెరా

కెప్లర్



సినిమాల్లో హీరోయిన్ పాత్రంటే ఒక కీలకమైన పాత్రగా వుండి సినిమా మొత్తాన్ని హీరోతోపాటు లీడ్‌చేస్తూ వుండేది. అందుకే హీరోకి ఎంత క్రేజ్ వుండేదో హీరోయిన్‌కి కూడా అంతే క్రేజ్ వుండేది. హీరోకి ప్రియురాలిగా, భార్యగా నటించినప్పటికీ మిగతా పాత్రలకు వదిన, మరదలు, కోడలు, కూతురు, తోడికోడలు వంటి సంబంధాలు కలిగి చక్కటి అభినయంతో హీరోయిన్ సినిమా అంతా చక్కబెట్టేది. 78 వసంతాల తెలుగు చలన చిత్ర పరిశ్రమలో అనేకమంది హీరోయిన్లు దశాబ్దాల తరబడి వెండితెరపై వివిధ పాత్రల్లో కనిపిస్తూ వచ్చారు.రానురాను హీరోయిన్ పాత్ర నిడివి, ఆమెకుండే అనుబంధాల సంఖ్య క్రమేపీ తగ్గిపోయి కేవలం గ్లామర్ డాల్‌గా, ఆటబొమ్మగా మారిపోయింది. పట్టుమని పదేళ్లు కూడా నిలదొక్కుకోలేక పోతున్న హీరోయిన్ల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. పది సినిమాలు కూడా నటించకుండానే తెరమరుగైపోయిన వారి సంఖ్య ప్రస్తుతం చాలా ఎక్కువగా కనిపిస్తుంది.

హీరోయిన్లా! అందాల ఆటబొమ్మలా!!

బాసు

దీనికి ప్రధాన కారణం హీరోయిన్ పాత్ర అందాల ఆరబోతకే పరిమితం కావడమే. దీనికే నేడు గ్రామర్ రోల్స్ అని పేరు. ఈ మాటలో కొట్టుకుపోతున్న హీరోయిన్లలో మిగతా పాత్రలతో మెలిగే నటనలో ఎక్కువ శ్రద్ధ కనిపించదు. కేవలం పాటలకు, తాను ప్రత్యేకంగా కనిపించే సన్నివేశాలకు ఆమె గ్లామర్‌ని విరబూయిస్తుంది. అందుకే నేటి హీరోయిన్లను చూస్తే అనురాగం, అనుబంధాలు గుర్తుకురావడంలేదు. ఆశతో కూడిన ఆరాధనా భావమే కనిపిస్తోంది.

సావిత్రి, జమున, అంజలీ దేవి, కృష్ణకుమారి, బి.సరోజా దేవి, కాంచన, వాణిశ్రీ, విజయనిర్మల, శారద మొదలైన వారు దశాబ్దాల తరబడి అగ్రహీరోయిన్లుగా ప్రేక్షకుల గుండెల్లో ఆరాధనా భావాన్ని కలిగి వున్నారు. ఇప్పటికీ అదే ఆరాధనా భావంతోనే వారి సినిమాలను తిలకించేవారు చాలా మంది వున్నారు. వీరు అడపాదడపా చిలిపి, శృంగార సన్నివేశాలు చేసినా సినిమా సినిమా మొత్తాన్ని లీడ్ చేయడం వల్ల ప్రేక్షకులు దానికి ప్రత్యేకతను ఇచ్చేవారు కాదు. వీరు హిట్ కాంబినేషన్‌గా కూడా పేరెన్నిక కావడంతో హీరోతో పాటు సమానమైన రెమ్యూనరేషన్లను, ప్రేక్షకుల అభిమానాన్ని పొందగలిగారు. నాటి తరంలో ఎన్టీఆర్ - కృష్ణకుమారి, ఏ.ఎన్.ఆర్ - సావిత్రి, ఏ.ఎన్.ఆర్ - వాణిశ్రీ, ఎన్టీఆర్ - బి.సరోజాదేవి, ఎన్టీఆర్ - అంజలీదేవి, కృష్ణ - విజయనిర్మల, శోభన్‌బాబు - కాంచన, శారద వంటి కాంబినేషన్స్ సూపర్ హిట్‌గా నిలవడంతో వీరిని చూస్తే అచ్చమైన దంపతులనే భావం ప్రేక్షకుల్లో కలిగేది. అందుకే కాంబినేషన్ ఎక్కువ నడచిన సమయంలో ఆమె హీరోతోపాటు సమానంగా, ఎక్కువ కూడా రెమ్యూనరేషన్ డిమాండ్ చేసేదన్న ఇండస్ట్రీ టాక్ కూడా ఆరోజుల్లో ఎక్కువగా వినిపించేది.

గిరిజ, రాజసులోచన, దేవిక, గీతాంజలి వంటి అనేకమంది నటీమణులు ఎక్కువగా హీరోయిన్ పాత్రల్లో రాణించక పోయినా ద్వితీయ శ్రేణి హీరోయిన్లుగా, కమెడియన్లకు జోడీలుగా మంచి పేరుతో పాటు ఎందరో నటీనటుల అభిమానాన్ని ప్రేక్షకుల అభిమానాన్ని పొంది దశాబ్దాల తరబడి వెండి తెరను రంజింపజేశారు. కామెడీ కాంబినేషన్లుగా రాజబాబు - రమాప్రభ, పద్మనాభం - గీతాంజలి, రేలంగి - గిరిజ, రమణారెడ్డి - సూర్యకాంతం ప్రేక్షకుల మదిలో ముద్రపడిపోయి వీరుకూడా హీరోయిన్లతో సమానంగా ఆదరణను, అభిమానాన్ని పొందగలిగారు.

హీరోయిన్ అంటే ఆహార్యం, అభినయం, నృత్యం వంటి అన్ని విభాగాల్లోనూ పరిణితి కలిగినదై వుండాలన్నది నేటి భావన. అందుకే నవరసాల్లో ఏ రసాన్నయినా ఇట్టే ఒలకబోసే పట్టు వారిలో వుండేది. అందువలనే సినిమా అంతా అన్ని పాత్రలతోనూ నడుస్తూ హీరోయిన్ రక్తికట్టించేది. ప్రేక్షకులు కూడా హీరోయిన్ కంటే ఆ పాత్రనే ఎక్కువగా సొంతం చేసుకునేవారు. అందుకే ఎన్టీఆర్ జోడీగా నటించిన సావిత్రి రక్తసంబంధంలో చెల్లిగా నటించినా ప్రేక్షకుడు మురిసిపోయాడు. మైమరచి ఆ పాత్రలకు పట్టాభిషేకం చేశాడు. ఎన్నో సినిమాల్లో అగ్రహీరోలు అగ్రహీరోయిన్లను (తమతో అనేక సినిమాల్లో నటించిన), సపోర్ట్ పాత్రలకు (జగ్గయ్య, కాంతారావు వంటివి) ఇచ్చి పెళ్లి చేసిన సందర్భాలు అనేకం. అయినప్పటికీ ప్రేక్షకులు జీర్ణించుకోగలిగారు, అభినందించారు, ఆదరించారు. అంటే హీరోయిన్ల పాత్ర స్వభావాలకు, అభినయానికి అంత ప్రాధాన్యత వుండేది.

పాతతరం హీరోయిన్లు నృత్యంలో కూడా ఆరితేరినవారే. ఎంతటి నృత్యాన్నైనా మాస్టర్ల సహాయంతో ఇట్టే ఒకే చేసేవారు. సెంటిమెంటుని పండించడంలో గ్లిజరిన్ అవసరంలేని కన్నీళ్లను అలవోకగా ఒలకబోసేవారంటే అతిశయోక్తి కాదు. పాత్రలపై పట్టు అంతగా వుండేది. రకరకాల పాత్రల్లో నటిస్తూ రకరకాల ఉద్వేగాలను పండించడంలో వీరిదే అగ్రతాంబూలం. ఏ పాత్రలో నటిస్తే ఆ పాత్రకు అతుక్కుపోవడమే కాదు ప్రేక్షకుల గుండెల్లో హత్తుకుపోయి నిలిచిపోయేవారు. అందుకే సీతమ్మతల్లి పాత్ర అంటే టక్కున అంజలీదేవి గుర్తుకొస్తుంది. మోతాదు మించని పడకింటి శృంగారాన్ని, ఆరుబయట అందాలను ప్రదర్శించి ప్రేక్షకులను రంజింపజేయటంలో ఆ తరం హీరోయిన్లు నిష్ణాతులనే చెప్పాలి. 'ఈరేయి తీయనిది.., చిటపట చినుకులు పడుతూ వుంటే..., పచ్చగడ్డి కోసేటి ...' వంటి అనేక పాటలు ఇప్పటికీ సున్నిత శృంగారంతో గిలిగింతలు పెడుతూనే వుంటాయి.

మధ్యతరం హీరోయిన్లుగా జయసుధ, జయప్రద, శ్రీదేవి, విజయశాంతి నుండి సౌందర్య వరకు అనేకమంది రంగుల చిత్రాల్లో దశబ్దాల తరబడి నటించి మెప్పించారు. వీరికాలంలో కూడా కృష్ణ - జయసుధ, జయప్రద, శోభన్‌బాబు - జయసుధ, బాలకృష్ణ - విజయశాంతి, చిరంజీవి - రాధ, రాధిక, కృష్ణ - శ్రీదేవి, వెంకటేష్ - సౌందర్య వంటి కాంబినేషన్లు ఎక్కువకాలం ప్రేక్షకులను రంజింపచేశాయి. ఈతరం హీరోయిన్లు కూడా సినిమా మొత్తం నడిపించడంలో తగిన పాత్రలను కలిగివుండేవారు. అభినయంలో నవరసాలను పండించేవారు. ప్రేక్షకులు వీరిని, పాతతరం నటీమణులను సొంతం చేసుకున్నంతగా కాకపోయినా కొంత ఆరాధనా భావాన్ని కలిగి వుండేవారు. ఈ తరం హీరోయిన్లను అందాల బొమ్మలుగా తీర్చిదిద్దడంలో దర్శకులు ఎక్కువ కష్టపడేవారని చెప్పాలి. అందుకే శృంగారాన్ని అభినయించడంలో ఈ తరం హీరోయిన్లు ఒకింత ఎక్కువనే చెప్పాలి. అయినప్పటికీ సినిమా తొలి సన్నివేశం నుండి చివరి సన్నివేశం వరకు కనిపించడం విశేషం.

ప్రస్తుత తరంలో నోటికి తిరగని పదాలతో పేర్లు కలిగిన హీరోయిన్లు పట్టుమని పది సినిమాలు కూడా నటించని పరిస్థితుల్లో దర్శనమిచ్చి, అదృశ్యమైపోతున్నారు. దానికి కారణం నేడు సినిమాల్లో హీరోయిన్ పాత్ర తీరుతెన్నులు సరిగా లేవు. కేవలం అందాలను ఆరబోసే బొమ్మగానే పరిగణిస్తున్నారు. దీన్ని దృష్టిలో వుంచుకుని మాగ్జిమమ్ ఆరబోయగల నటిని హీరోయిన్‌గా ఎంపిక చేసుకోవడంలో నిర్మాతలు, దర్శకులు ఆసక్తి కనబరుస్తున్నారు. అందుకే హీరో రేంజ్ రెమ్యూనరేషన్‌ను అందుకోలేకపోయినా 'దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న' చందాన కోటి వరకు కొంతమంది గుంజగలుగుతున్నారు. ఎంతగొప్ప అందమున్నా తొలి సినిమా బిగ్గెస్ట్ హిట్ కాకపోతే ఆమె అందం బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. అందుకే హీరోయిన్ కావాలనుకునేవారు సక్సెస్ జోరుమీదున్న హీరోలను వెదుక్కుని ఎంట్రీ యిస్తున్నారు. ఒకవేళ చిన్న హీరోతో ఎంట్రీ దొరికినా ప్రొడక్షన్‌కి పేరుంటే ఒకే చెపుతున్నారు. అన్నీ కలిసొస్తే త్రిష, అనుష్క, ఇలియానాల మాదిరి కొద్ది సంవత్సరాలు లాగించగలుగుతారు. లేకపోతే ఎంత గించుకున్నా ఇండస్ట్రీలు మారినా ఛాన్సులు మాత్రం శూన్యమనేది నగ్నసత్యం. ఈ పరంపరలో అదృష్టం బాగున్నంత సేపు గోల్డెన్ లెగ్స్, ఫ్లాప్‌లు వరుసగా పలకరిస్తే ఐరెన్‌లెగ్గులుగా ముద్రపడిపోవడం, కెరీర్ ముగిసిపోవడం ఖాయం. అప్పుడు హీరోయిన్ల మన్న భావనను పక్కన పెట్టి మళ్లీ అదృష్టం కోసం 'ఐటమ్ సాంగ్' చేయడానికి సైతం 'సై' అనడం జరుగుతుంది. కొంతమంది హీరోయిన్లు పెద్ద హీరోలతో నటిస్తూనే మరోపక్క పార్ట్‌టైమ్ జాబ్‌లా ఐటమ్ సాంగ్స్ చేస్తున్నారు.

అందుకే అగ్రహీరోల సరసన వెలుగుతున్నప్పుడే చిన్న హీరోలతో కూడా అవకాశాలను, భారీ రెమ్యూనరేషన్‌లను అందుకోవాలి. ఒక వేళ చిన్న హీరో చిత్రం హిట్ అయితే మరిన్ని అవకాశాలు పెరుగుతాయి. ఫట్ అయితే అగ్రహీరో సినిమా ఎలాగూ కాపాడుతుంది. ఏదేమైనా నేటి హీరోయిన్లు కెరీర్‌ని చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకోకపోతే ఇట్టే కనుమరుగయ్యే ప్రమాదం వుందన్నది వారికి తెలిసిందే!

ఈ తరం హీరోయిన్లకు ఎక్కువగా సినిమాలో మిగతా పాత్రలలో (అసలు వుంటే కదా!) సంబంధం వుండదు. అందుకే అనుబంధాల ఎమోషన్లు చేయనవసరం లేదు. కేవలం గ్లామర్ డాల్‌గా పాట వచ్చేముందు సన్నివేశంలో కనిపించి వెళ్లిపోతే సరిపోతుంది. నేటి కథల డిమాండ్ అంతే! నేడు పరిశ్రమ బికినీ అందాలు, లిప్‌లాక్ కిస్సుల ఫోబియాతో కొట్టుమిట్టాడుతోంది. అందుకే హీరోలు, నిర్మాతలు వాటికోసం ప్రతేక దృష్టి పెట్టడంతో డాన్స్ మాస్టర్లు, దర్శకులు సన్నివేశాలను రక్తికట్టించే పనిలో పడుతున్నారు. కెరీర్‌తోపాటు అందాన్ని సొమ్ము చేసుకోవడంలో హీరోయిన్లు అందాల ఆరబోతకు ఒకే చెపుతూ వారి డిమాండ్‌ని పెంచుకుంటున్నారు.

అందుకే ఒకనాడు ప్రేక్షకుడు హీరోయిన్‌ని వదిన, అమ్మ, చెల్లి, అక్క, ప్రియురాలు వంటి బంధాలతో సమాన దృష్టితో చూసి ఆరాధించేవాడు. అప్పుడు కేవలం హీరోయిన్ అంటే హీరోకే కాదు తనకి హీరోయిన్‌గా భావిస్తూ ఆరాధిస్తున్నాడు. అందుకే గుళ్లను సైతం కట్టడానికి వెనుకాడడం లేదు.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో ఇలా వచ్చి అలా వెళ్లిపోయే మెరుపుతీగలాంటి హీరోయిన్ అందాల ఆరబోత ఎంతైనా అవసరమన్నది సినిమా తీసేవారి గట్టినమ్మకం. దానికోసం ఎంతైనా వెచ్చించి ప్రపంచంలో అందం ఎక్కడ వున్నా వెతికి పట్టుకుని ప్రేక్షకులకు కనువిందు చేయాలని ఆడిషన్స్ పెడుతూ ఉంటారు. ఆట బొమ్మలుగా కనిపించే నేటి హీరోయిన్లు ఎక్కువకాలం నిలబడలేకపోయినా 'అందం చూడవయా.. ఆనందించవయా..' అన్నట్లు ప్రేక్షకులను రంజింపచేసి సినిమా స్టార్స్‌గా ముద్రపడాలని ఆశపడడం సహజం, వాస్తవం. ఎందుకంటే సినిమా ఓ గ్లామర్ ప్రపంచం.

★



తెలాసా!

బెలూన్ సోఫా

వావ్! సోఫా భలేగా వుందే? ఒక్కసారి కూర్చుని ఎగిరి చూడాల్సిందే' అనుకుంటున్నారా? ఇది చూడానందం కోసమేనండోయ్. కాదూ కూడదని మామాట వినకుండా కూర్చున్నారో దెబ్బయిపోతారు. ఎందుకంటే ఇది మామూలు సోఫాకాదు. బూరలతో చేసిన సోఫా. చిన్న చిన్న బూరలనుపయోగించి ఎంతో సృజనాత్మకంగా దీన్ని తయారుచేశాడో ట్విస్టర్. మధ్యలో ఈ ట్విస్టరెవరు? అనుకుంటున్నారా? ఇలా బూరలతో రకరకాల ఆకారాలు, వస్తువులు చేసేవారిని ట్విస్టర్ అనే పిలుస్తార్లెండి. కాకపోతే ఈ బెలూన్ సోఫా చేసిన వారి పేరు, ఊరు మాత్రం అడక్కండి. ఏదో ఇంటర్నెట్‌లో కనిపిస్తే ఇలా మీ ముందుంచాం. సంతోషమేనా!

చిలగడదుంపే

దుంపలన్నిట్లోకి చిలగడదుంప రుచే వేరు. దుంపలను శుభ్రంగా కడిగి కూసింత నెయ్యి పట్టించి ఉడకబెట్టుకుని తింటే వుంటాయి... సూపర్. అలాగే చిలగడదుంపను బొగ్గులమీద కాల్చుకుని తింటుంటే వుంటుందీ! మెత్తగా అలా గొంతులో జారిపోతుంది. ఇంకా వీటిని పచ్చిగా కూడా లాగించేయొచ్చు. కొందరైతే టమోటా కూరలో కూడా వేసుకుంటారు. పాకశాస్త్రంలో ఇంత చరిత్ర వున్న చిలగడ దుంప గురించి తెలియనిదెవరికి చెప్పండి. ఇదిగో ఖలీల్ అనే లెబనాన్ పెద్దమనిషి చేతిలో వున్నదేంటో చెప్పండి. తెలీడంలేదా? అయ్యో...! అది కూడా చిలగడదుంపే బాస్. కాకపోతే సైజే తేడాగా వుంది. ఇంతకీ దాని బరువు ఎంతనుకుంటున్నారు? ఎంతా! సింపుల్‌గా 25 పౌండ్లు. అంత పెద్ద దుంపను పండించిన రైతుగా గిన్నిస్ బుక్ ఎక్కాలని తపనపడుతున్నాడు ఖలీల్. కోరిక తీరాలని కోరుకుందామా!



మిర్చి మహిళ

మామూలుగా కూరలో ఒక పచ్చిమిరపకాయ ముక్క వస్తేనే తీసి పక్కన పెడతాం. అలాంటిది రెండంటే రెండు నిముషాల్లో 51 పచ్చిమిరపకాయలను తినగలమా! అమ్మో కళ్లెంట, ముక్కులెంట నీరు ఏకధాటిగా కారిపోవూ! కాలు నేలమీద పెట్టకుండా కనీసం గంటసేపైనా అన్ని రకాల నృత్యాలూ చేసేయమూ! కానీ 28 ఏళ్ల ఆనందిత దత్తా మాత్రం స్వీట్లు తిన్నంత సులభంగా 51 పచ్చిమిరపకాయలను తినేయగలదు. అంతేనా! ఆమె చేసే పని మరోటి చెప్పామంటే ఆశ్చర్యంతో నోరు తెరిచేస్తారు. ఆనందిత ఈ పచ్చిమిర్చిని తినబోయే ముందు మిరపగింజలను కళ్ల మీద చల్లుకుంటుంది తెల్సా. ఇలా మిర్చి తినే అలవాటు ఆమెకు చిన్ననాటి నుంచి వుంది. తన తోటి పిల్లలంతా రేగుపళ్లకోసం వెతుక్కుంటుంటే ఈమె మాత్రం మిర్చి కోసం వెతికేది. వాటిని ఉప్పుతో నంజుకొని మరీ తినేది. అలా పచ్చిమిర్చిని లాగించని రోజున ఆమెకు ఏమీ తోచదంట. అందుకే కాబోలు జిహ్వాకో రుచి అన్నారు పెద్దలు.



లావొక సమస్యే

తినేదేదైనా సరే కంటికి కనిపిస్తే చాలు. పొట్టలో పడేస్తే ఓ పనైపోతుంది. లోపలికెళ్లాక దానిపని అది చేసుకుంటుందిలే అనుకునేవారు చాలామందే వున్నారు. ఇదిగో ఈ ఫొటోలో కనిపిస్తున్న చైనావాసి లియాంగ్ వాంగ్ కూడా అదే కోవకు చెందినవాడు. దాంతో మూడు పదుల వయసులోనే 230 కేజీల బరువెక్కాడు. ఇంక తన ఒళ్లు తను మోసుకోవడమే కష్టమైందతనికి. చూశారుగా సాయం లేకుండా కాలు తీసి కాలు పెట్టలేని పరిస్థితుల్లో ఎలా వున్నాడో! అంతేకాదు. అతను ఏ పనీ సొంతగా చేసుకోలేడు. ఈమధ్యే ఈయనగారిని ఆసుపత్రిలోకూడా చేర్చారు. బరువు తగ్గడానికి ఎన్నో రకాలుగా ప్రయత్నించి విఫలమయ్యాడు. లియాంగ్‌ను చూశాకైనా ఏదిపడితే అది పొట్టలో వేయడం మానుకోవాలి మరి.



చికెన్ ఫాంటసీ

కావలసిన పదార్థాలు

చికెన్ - 1 కిలో, ఉల్లిపాయ ముక్కలు- 1 కప్పు
అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి నూరిన ముద్ద - 2 టేబుల్‌స్పూన్లు
టమాటా - 1, ఉప్పు - తగినంత
నూనె - 2 టేబుల్ స్పూన్లు
బంగాళాదుంపలు - 3
కారం - సరిపడినంత
మిరియాల పొడి - కొద్దిగా

చీజ్ రోస్టుకు

తరిగిన చీజ్ - 4 టేబుల్ స్పూన్లు
వెన్న - 1 టేబుల్ స్పూన్
బ్రెడ్ స్లైసులు - 2, గుడ్డు - 1
కార్న్‌ఫ్లోర్ - 2 టేబుల్ స్పూన్లు
బేకింగ్ పౌడర్ - చిటికెడు, ఉప్పు - తగినంత
ఆవాలపొడి - 1 టీస్పూన్

సాస్ కోసం...

వెన్న - 1 టేబుల్ స్పూన్
కార్న్‌ఫ్లోర్ - 2 టేబుల్ స్పూన్లు
పాలు - 1 కప్పు
చికెన్ ముక్కలు ఉడికించిన నీళ్లు - 1 కప్పు
వెనిగర్ - 1 టేబుల్ స్పూన్
సోయాసాస్ - 1 టేబుల్ స్పూన్
చిల్లీసాస్ - 1 టీ స్పూన్
మిరియాల పొడి - పావు టీ స్పూన్
ఉప్పు - తగినంత

అలంకరణకు

తురిమిన చీజ్ - పావు కప్పు
కొత్తిమీర ఆకులు
టమాటా కెచప్ - 2 టేబుల్ స్పూన్లు

తయారు చేసే విధానం

చికెన్‌ను కడిగి, నాలుగు జాయింట్లుగా కోసుకోవాలి. ఒక పాత్రలో రిఫైండ్ ఆయిల్‌ను వేడిచేసి ఉల్లి ముక్కలు, టమాటా ముక్కలు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి పేస్ట్, ఉప్పు, చికెన్ ముక్కలను వేసి కలపాలి. అందులో 2 కప్పుల నీళ్ల పోసి సన్నటి సెగపై వుడకనివ్వాలి. ఆ నీరు సగమయ్యేంత వరకు ఉడకనివ్వాలి. ఆ నీటిని వడకట్టి వేరుగా వుంచుకోవాలి.

బంగాళా దుంపలను ఉడకబెట్టి వాటిని గుజ్జుగా చేసుకోవాలి. దానికి ఉప్పు, కారం, మిరియాల పొడిని కలిపి పక్కన పెట్టుకోవాలి.

చీజ్ టోస్టు

బ్రెడ్ స్లైసుల అంచులను తీసి నాలుగు భాగాలుగా కోసి పెట్టుకోవాలి. గుడ్డు సొన, చీజ్ తురుమును కలిపి బ్రెడ్ ముక్కలను అందులో ముంచి నూనెలో వేయించాలి. నూనెను వడకట్టి వేరే పాత్రలో పెట్టి మూత పెట్టాలి.

బ్రౌన్ సాస్

కళాయిలో వెన్నను కరగబెట్టి కార్న్‌ఫ్లోర్ ను వేసి కొద్దిగా వేయించండి. ఉడకబెట్టిన చికెన్ నీళ్ళు, పాలను విడివిడిగా నెమ్మదిగా కళాయిలోని మిశ్రమంలో పోస్తూ కలపాలి. సాస్ చిక్కబడేంత వరకూ సన్నటి మంటమీద ఉడకనిచ్చి చిక్కబడుతుండగా సాస్‌ను దించేయాలి.

పెద్ద పాన్‌ను తీసుకుని కొద్దిగా వెన్న వేసి ఉడికించి పెట్టుకున్న చికెన్ ముక్కలను వేయించాలి. వేగిన చికెన్ ముక్కలపై బ్రౌన్ సాస్ పోయాలి. ఈ మిశ్రమాన్ని కలిపి సన్నటి సెగమీద ఉడికించాలి.

వడ్డించే పాత్రలో లేత క్యాబేజీ ఆకులను కడిగి, తుడిచి పరచండి. టోస్టు ముక్కలను వాటిపైన వరుసగా పేర్చాలి. బంగాళా దుంప ముద్దను ఆ టోస్టుల పైపొరగా పెట్టాలి. దానిమీద టమాటో కెచప్‌ను వేయాలి. ఇప్పుడు సాస్‌తో కూడిన చికెన్ ముక్కలను ఒక పొరగా దానిపై వేయాలి. కొంచెం టమాటో కెచప్‌ను అక్కడక్కగా చల్లి తురిమిన చీజ్‌ను, తరిగిన కొత్తిమీరను చల్లి వడ్డించి చూడండి. అంతే.

చికెన్ చౌ

కావలసిన పదార్థాలు

చికెన్ - 1 కిలో, ఉల్లికాడలు - 4
అల్లం - అంగుళం ముక్క
కాప్సికమ్ - 2, క్యాబేజీ - సగం
సోయాసాస్ - 1 టేబుల్ స్పూన్
టమాటా సాస్ - 1 టేబుల్ స్పూన్
వెనిగర్ - 1టేబుల్ స్పూన్
తేనె - 1 టేబుల్ స్పూన్
ఉప్పు - తగినంత
మిరియాల పొడి - పావు స్పూన్
అజినమోటో - కొంచెం
నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారు చేసే విధానం

ఒక పాత్రలో నూనె వేడిచేసి అల్లం ముక్కలను, చికెన్ ముక్కలను దోరగా వేయించాలి. అందులోనే ఉల్లి కాడల ముక్కలను కలిపి మరి కాసేపు వేయించాలి. క్యాబేజీ, క్యాప్సికమ్ ముక్కలు తప్ప మిగతా వస్తువులన్నీ చికెన్‌లో వేసి కలిపి పావుకప్పు నీళ్ల పోసి ముక్కలు మెత్తబడేంతవరకు సన్నటి సెగమీద ఉడికించాలి. ఇవి ఉడికాక క్యాబేజీ, క్యాప్సికమ్ ముక్కలను వేసి కలపాలి. ఆతర్వాత అవి మగ్గేంతవరకు ఇగరనిచ్చి దించి వేడిగా వడ్డించండి.

చికెన్ నికోస్తి

కావలసిన పదార్థాలు

బోన్‌లెస్ చికెన్ ముక్కలు - 6
వెన్న - 100గ్రా, టమాటాలు - 6
ఉల్లిపాయ - 1, పుట్టగొడుగులు - 200 గ్రా
పెద్ద టమాటాలు - 2 (మగ్గబెట్టి గుజ్జు చేయాలి)
ఫ్రెంచి చిక్కుళ్లు - 200 గ్రాములు (ముక్కలు కోసి ఉడకబెట్టాలి)
చీజ్ ముక్కలు - 100 గ్రా, కొత్తిమీర - 1 కట్ట
అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి ముద్ద - 3 టేబుల్ స్పూన్లు
పసుపు - 1 స్పూన్, ఉప్పు - తగినంత

తయారు చేసే పద్ధతి

చికెన్ ముక్కలను కడిగి ముక్కలు చేసి అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి, పసుపు, ఉప్పులను కలిపి ఒక గంట ఊరబెట్టాలి. 50 గ్రాముల వెన్నను కళాయిలో వేసి ఊరబెట్టిన చికెన్ ముక్కలను దోరగా వేయించాలి. వేగిన ముక్కలను పక్కన పెట్టి అదే కళాయిలో తరిగిన ఉల్లిపాయ, పుట్టగొడుగు ముక్కలు, టమాటా గుజ్జు, కొంచెం కొత్తిమీర, ఉప్పు వేసి ఒక కప్పు నీళ్ల పోసి చిక్కటి సాస్‌లా అయ్యేంత వరకు ఉడికించాలి. 6 చిన్న టమాటాలను కొద్దిగా వెన్నలో మెత్తబడకుండా వేయించాలి. పొడవు ఎక్కువగా వుండే గిన్నెను తీసుకుని దానికి అడుగున వెన్న రాసి చికెన్ ముక్కలను వరుసగా ఒకదానిపై ఒకటి వచ్చేలా అమర్చాలి. దానిపై పుట్టగొడుగుల సాస్‌ను వేయాలి. దానిపై స్లయిసుగా చేసిన చీజ్ ముక్కలను అమర్చాలి. వేయించిన టమాటాలు దానిచుట్టూ అమర్చి ఉడికించిన ఫ్రెంచి చిక్కుళ్లను చుట్టూ వేసి చీజ్ ఎర్రగా అయ్యేంత వరకు కాల్చి టేబుల్ మీద పెట్టేయండి. ★







"చక్రవర్తి అశోకుడెచ్చట
జగద్గురు శంకరుడెచ్చట?
ఏవి తల్లీ నిరుడు కురిసిన
హిమ సమూహములు?
షాజహాను అంతఃపురమ్ములో
షట్పదీ శింజాన మెక్కడ?
ఝాన్సీ లక్ష్మీ బాయి ఎక్కిన
సైంధవం నేడేది తల్లీ?"

అంటూ శ్రీశ్రీ గడచిన కాలపు గురుతులను గానం చేశాడు. "ఆ రాణీ ప్రేమ పురాణం ఈ ముట్టడికైన ఖర్చులూ మతలబులూ ఖైఫీయతులు ఇవి కావోయ్ చరిత్ర సారం" అన్న కవే ఈ విధంగా రాశాడంటే గత చరిత్ర అవశేషాల పట్ల మరీ ముఖ్యంగా అమూల్యమైన వారసత్వం పట్ల ఎవరికైనా ఎంత అనుబంధం, ఆకాంక్ష వుంటుందో తెలుస్తుంది.



మరలిరాని మన సంపద

- షహీద్

స్వాతంత్ర్య పోరాట కాలంలో భారతీయులు ...
"కోహినూరు నీ జడలో పువ్వట ....
నమో భరత మాతా
మాతా ...భవిష్యత్ విధాతా.... అని పాడుకునేవారు.

రత్నగర్భగా అద్భుత సంపదలకు కళా ఖండాలకు నిలయంగా ప్రపంచాన్ని ఆకర్షించిన భారతదేశం నిజంగానే యావత్ ప్రపంచాన్ని ఆకర్షించింది. అదే భారతీయుల పాలిట పెను శాపంగానూ మారింది. ఈ సంపదల కోసం దేశ దేశాల దురాక్రమణదారులు ఇండియాపై నిరంతరం దాడులు చేసి కొల్లగొడుతూ వచ్చారు. వారిలో కొందరు ఈ దేశంలో లీనమైపోయి దీన్నే తమ నెలవుగా చేసుకున్నారు. కాని వీరందరికీ భిన్నంగా పాశ్చాత్యులు మరీ ముఖ్యంగా ఆంగ్లేయులు మన దేశాన్ని వలసగా చేసుకుని ప్రజలను బానిసత్వంలోకి నెట్టి దేశ సంపదను గుల్లచేశారు. ఆ క్రమంలోనే ఇంతకు ముందు పాటలో చెప్పుకున్న అమూల్య కళాఖండాలతో పాటు అనేకానేక అమూల్య సంపదలను తరలించుకునిపోయారు. ఎంచక్కా తమ రాణుల కిరీటాల్లో, సింహాసనాల్లో, వస్తు ప్రదర్శనశాలల్లో అమర్చుకున్నారు. కోహినూరు వజ్రం, నెమలి సింహాసనం, మైసూరు పులి టిప్పు సుల్తాన్ సునిశిత ఖడ్గరాజం, మహా తాత్వికుడైన బుద్ధుడి మనోహర ప్రతిమ, మరెన్నో ఎన్నెన్నో భారతీయ కళా ఖండాలు పాశ్చాత్య దేశాల్లో పడి వున్నాయి. 200 ఏళ్ల పరాయిపాలనను స్వాతంత్ర్య పోరాటంతో తుదముట్టించగలిగాము గాని వారి హస్తగతమైన మన ఘన వారసత్వ సంపదను మాత్రం తిరిగి తెచ్చుకోలేకపోతున్నాము. ఇది భారతీయుల ఆవేదన. ఆరాటం.

ఈమధ్య బ్రిటన్ ప్రధాని మనదేశాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా మీడియావారు ఆయనకు ఓ ప్రశ్న సంధించారు. "మీ దగ్గరున్న మా కోహినూరు వజ్రాన్ని ఇస్తారా?" అనడిగారు. దానికాయన ఏమన్నారో తెలుసుగా. "అలా ఇచ్చేస్తే మా మ్యూజియం అంతా ఖాళీ అయిపోతుంది" అని. ఇక్కడ రెండు విషయాలు స్పష్టమౌతాయి. ఒకటి: లండన్ మ్యూజియంలో వున్నవేవీ వారివి కావు. అధికశాతం ఇతర దేశాల నుంచి సేకరించి భద్రపరచినవి. రెండు: మన కోహినూర్ వజ్రాన్ని ఇవ్వడం వారికి ఇష్టం లేదు అని. దాంతో మనవారి మొహాలు కాస్త చిన్నబోయాయి. ఈ బాధ ఇవాళ్టిది కాదు. వాటిని చేజార్చుకున్న క్షణం నుంచీ భారతీయులను విడవకుండా వుంది. ఎక్కడున్నా కోహినూర్ వజ్రం, నెమలి సింహాసనం, టిప్పు ఖడ్గం మనవనే చెప్పుకుంటాం. అవి ఎక్కడున్నా మనదేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేస్తూనే వుంటాయి.

నిజానికి మన దేశం మాత్రమే కాదు. ప్రపంచ వ్యాపితంగా వలసపాలన కోరలలో నలిగిన ప్రతి వర్ధమాన దేశమూ, లేదా పరాజయాలు చవి చూసిన ప్రతి పాత సామ్రాజ్యమూ ఇదే కోరుకుంటున్నది. ఇందుకోసం ఇటీవలనే

ఈజిప్పు రాజధాని కైరోలో ఒక అంతర్జాతీయ సభ కూడా జరిగింది. బొలీవియా, చైనా, సైప్రస్, గ్రీస్, గ్వాటిమాలా, హోండురాస్, ఇరాక్, ఇటలీ, లిబియా, మెక్సికో, నైజీరియా, దక్షిణ కొరియా, స్పెయిన్, శ్రీలంక, సిరియా తదితర దేశాలు ఈ సమావేశంలో పాల్గొని ప్రాచీన సంపదలు కళాఖండాల తస్కరణను, తరలింపును నిరోధించేందుకు ఐక్యరాజ్యసమితి గట్టిగా జోక్యం చేసుకోవాలని కోరాయి. ఈ దేశాల్లో చాలా భాగం మన లాగే ప్రాచీన నాగరికతకు నిలయాలుగా పేరొందినవే. ఈజిప్పు పిరమిడ్లు వగైరాల సంగతి అందరికీ తెలుసు. మాయా నాగరికతకు నిలయం మెక్సికో. మనలాగే ప్రాచీన ప్రాచ్య నాగరికతకు ఆటపట్టు చైనా. మొదట మెసపుటేమియా పేరిట ప్రసిద్ధమైన ఇరాక్ తర్వాత కాలంలో బాగ్దాద్ కథలన్నిటికీ రంగస్థలం. ఐరోపాలో నాగరికతా వికాసానికి తొలి పాదం గ్రీస్. రోమను సామ్రాజ్య పీఠం ఇటలీ. తర్వాతి కాలంలో ప్రపంచాధిపత్యం సాధించిన బ్రిటన్ వీటన్నిటి నుంచి అనేక విధాల సంపదలు తరలించుకుపోయింది. బ్రిటన్ ఆధిపత్యం స్థిరపడక ముందు ఇతర దేశాలు కూడా అలాగే కొన్నింటిని కైవశం చేసుకున్నాయి.

ఇదిగాక పాశ్చాత్య దేశాలు ప్రాచీన కళాఖండాలతో వ్యాపారం కోసం అక్రమ రవాణాను ప్రోత్సహించాయి. అలాగే కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఎంతగానో కోరుతున్నా వారి సంపద వారికి అప్పగించకుండా భారీ ఖరీదులకు వేలం వేసి కుబేరుల పరం చేశాయి. ఆ విధంగా వాటిపై తమకు హక్కు లేదన్న వాదనను తీసుకొచ్చాయి. వాస్తవంలో చిన్న దేశాల పట్ల సామ్రాజ్యవాదుల దురహంకారానికి ఇది కూడా ఒక నిదర్శనం. తమ దేశ వారసత్వ సంపద కోసం ఒక దేశ ప్రభుత్వాలు కోరుతుంటే వారిని కాదని వ్యాపార సరళిని ప్రోత్సహించడం నాగరికం కూడా కాదు. కాని సామ్రాజ్యవాద దేశాలకు ఇతరుల ఆత్మ గౌరవం గాని తమ నాగరికతా విలువలు గాని ప్రధానం కానే కాదు. స్వలాభమూ, స్వీయాధిపత్యమూ నిలబెట్టుకోవడమే వారి పరమార్థం. అందుకే వర్ధమాన దేశాలు ఎన్నిసార్లు ఎన్ని విధాల కోరినా వాటి వారసత్వ సంపదను వారికి అప్పగించేందుకు సుతరామూ ఒప్పుకోవడం లేదు. ఐక్యరాజ్యసమితి ప్రాచీన సంపద అపహరణను, తరలింపును నిషేధిస్తూ ఒక చట్టం చేసింది. అయితే ఇది 1970 తర్వాత కాలానికే వర్తిస్తుంది. నిజానికి జరగాల్సిందంతా దానికి ముందే జరిగింది. వాటికి సంబంధించి ఈ ఒప్పందంలో ఎలాంటి ప్రస్తావన లేదు. పైగా అన్ని విషయాల్లో లాగే ఈ ఒప్పందాన్ని కూడా అమెరికా అమోదించలేదు. కనక ఇది అన్ని విధాల కంటి తుడుపు వ్యవహారం మాత్రమే. అందుకే ప్రపంచ దేశాలు కైరో సమావేశంలో దీనిపై సామూహికంగానే వత్తిడి చేయాలని నిర్ణయించుకున్నాయి.

విదేశాల నుంచి మనకు రావాలని ఇండియా కోరుతున్న జాబితాలో చాలా వున్నాయి. తరచూ చెప్పుకునే వాటికి తోడు భోజుల కాలం నాటి సరస్వతీ విగ్రహం కూడా వాటిలో ఒకటి. అసలు భారత దేశ ప్రాచీన నాగరికత పట్ల వున్న ఆకర్షణ, ఆదరణ దృష్ట్యా మన కళాఖండాలు మంచి రేటు పలుకుతాయి. పరాయిపాలకులు తీసుకు పోయినవాటి మాట అటుంచి 1977,78,79 మూడేళ్లలోనే 3000పైగా ఇలాంటి చౌర్యాలు జరిగాయి. దొంగతనాలుగా చెబుతున్నప్పటికీ నిజానికి ఇవన్నీ అంతర్జాతీయ ముఠాల ఆధ్వర్యంలో జరిగిన తరలింపులే. ఐరాస లెక్కల ప్రకారం 1979-89 మధ్య దశాబ్దిలో యాభై వేలకు పైగా భారతీయ కళాఖండాలు సరిహద్దులు

నెమలి సింహాసనం

షాజహానుకు ఆభరణాలంటే ఎంతో అభిమానమని చెప్తుంటారు. ఆయన 1628లో సింహాసనం అధిష్టించగానే ఒక ఆలోచన కలిగింది. ఖజానా నిండా అమూల్యమైన రత్నాలు, బంగారం, ఆభరణాలు వుండేవి. ఇవన్నీ ఖజానాలో ఏదో ఒక మూల వుండేకంటే దర్బారు వచ్చినవారందరికీ కనిపిస్తే బాగుంటుందని ఆలోచించాడు. తన రాజనగరులోను, వివిధ రాజధానులలోను వున్న రత్నాలు, ముత్యాలు, వజ్రాలు, కెంపులు బంగారం అన్నీ తెప్పించి ...వాటిలో గొప్ప రత్నాలనన్నింటిని ఏరి లక్ష తులాల బంగారంతో సింహాసనాన్ని చేయించాడు. ఈ సింహాసనం 5 గజాల ఎత్తు, 3 1/4 గజాల పొడుగు, 2 1/2 గజముల వెడల్పు వుండేట్లు నిర్ణయించారు. సింహాసనం పైకప్పుమీద రెండు బంగారు నెమళ్ల బొమ్మలుంటాయి. వీటిమధ్య అత్యంత విలువైన నవరత్నాలను తాపడం చేశారు. ఏడేళ్లపాటు ఎందరో కంసాలులు, శిల్పులు ఎంతో కష్టపడి దీన్ని రూపొందిం[illegible] మజూరీనే కోటిరూపాయలైంది. ఇది తర్వాత ఎందరో చేతులు మారింది. ప్రస్తుతానికి పర్షియాలో వుంది.

కోహినూర్ వజ్రం

1877 జనవరి మొదటి తేదీన కోహినూర్ వజ్రం వశమైన తర్వాతనే బ్రిటిష్ రాణి విక్టోరియాకు 'ఖైజార్ ఎ హింద్' అన్న బిరుదును జోడించారు. అంటే భారత దేశపు మహాసామ్రాజ్ఞి అని అర్థం. దాన్ని ఆమె కిరీటంలోనూ అమర్చారు. ఇప్పటికీ అదే ఆ కిరీటంలో అత్యంత ప్రకాశవంతమైన వజ్రం.

అలాంటి కోహినూరు వజ్రం దొరికింది తెలుగు నేలమీదేనంటే ఆశ్చర్యం కలగొచ్చు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకాలో కొల్లూరు గ్రామంలో వజ్రపుగనిలో దొరికింది. పూర్వం భారతదేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలిన మాళవరాజ వంశమున క్రీశ 1300 ప్రాంతంలో ఈ కోహినూరు వజ్రం వున్నట్టు చరిత్ర చెప్తోంది. ఈ వంశస్థులు వెయ్యి సంవత్సరాల పాటు మహ్మదీయులను ప్రతిఘటిస్తూ వింధ్యపర్వతానికి, నర్మదానదికి గల మధ్యభాగాన్ని పరిపాలించారు. చివరికి 1305లో అల్లాయుద్దీన్ ఈ రాజ్యాన్ని జయించి అక్కడి ధనరాసులనుకూడా సొంతం చేసుకున్నాడు. అప్పడే కోహినూరు వజ్రం కూడా ఢిల్లీ సుల్తాను వశమైందని వేరేచెప్పాలా!

తర్వాత పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీంలోడీని ఓడించి మొఘలాయి సామ్రాజ్యాన్ని స్థాపించినప్పుడు కోహినూర్ వజ్రం ఆయన వశమైంది. ఇది తర్వాత వారసత్వంగా మొఘల్ వంశీయులకు సంక్రమిస్తూ వచ్చింది. షాజహాను పాలనాకాలంలోనే నెమలి సింహాసనాన్ని తయారుచేయించాడు. ఔరంగజేబు మరణించేనాటికి మొఘల్ సామ్రాజ్యం ఉచ్ఛస్థితిలోనే వుంది. చక్రవర్తి ఖజానాలో వున్న ధనకనక వస్తు వాహనాల విలువ ఇంత అని చెప్పడానికి లేదు. కోహినూరుతో సహా ఎన్నో అమూల్యరత్నాలున్నాయి. షాజహాను చేయించిన అమ్యూల్యమైన నెమలి సింహాసనంతోసహా మరి 9 సింహాసనాలున్నాయి. పారశీక రాజైన నాదిర్షా భారతదేశంమీదకు దండెత్తి అత్యంత విలువైన సొమ్మును దోచుకెళ్లాడు. ఆ సొత్తు విలువ ఇంత అని వేయడానికే ఎందరో కష్టపడ్డారు. చివరకు నగల విలువే 20 కోట్ల వరకు వుంటుందని అంచనావేశారు. ఇవిగాక కోట్ల రూపాయల విలువచేసే వస్తువులు, నాణేలు పట్టుకెళ్లాడు. నాదిర్షా చేతుల్లోంచి తిరిగి సిక్కురాజైన రంజిత్‌సింగు మహారాజు దగ్గరకు చేరింది. ఆయన తదనంతరం బ్రిటిషు గవర్నర్ జనరల్ డల్‌హౌసీ దాన్ని వశం చేసుకున్నాడు. అతను కోహినూర్ వజ్రాన్ని రాణి విక్టోరియాకు బహూకరించాడు. కోహినూరు వజ్రం కొయ్యక పూర్వం 900 క్యారట్లు వుండేదని, తెలివితక్కువగా కోయడం వల్ల దాని బరువు తగ్గిపోయిందని చరిత్రకారులు రాశారు. ఇది ఇంగ్లీషు వర్తక కంపెనీ చేతికి వచ్చేటప్పటికి 186 క్యారట్లు వుంది. దానిని లండన్‌లో కోసి సాన పట్టించడంలో జరిగిన పొరపాటు వల్ల 106 క్యారెట్లకు తగ్గిపోయింది.

దాటాయి! మారు మూల ప్రాంతాల్లోని మ్యూజియంలు, కళా కేంద్రాలలో ఇలాంటి అపహరణలు సులభంగా జరుగుతాయని ఒకప్పుడు అనుకునేవారు. కాని పాట్నా నగర మ్యూజియంలోనూ ఆఖరుకు రాష్ట్రపతి భవనంలోనూ కూడా ఇలాంటి చౌర్యాలు జరిగాక ఈ ముఠాల శక్తి తెలిసి వచ్చింది. స్వభావం వేరైనా శాంతినికేతన్‌లో రవీంద్రనాథ రాగూర్ నోబుల్ పురస్కారం అపహరించడం కూడా ఈ జాబితాలోకే వస్తుంది.

1997లో మ్యూజియంలలోని మూడో వంతు కళాఖండాలు గల్లంతైనాయి. ఇందులో అనేక వాటిని తర్వాత పట్టుకున్నప్పటికీ జరగాల్సిన నష్టం జరిగేపోయింది. విగ్రహాలను కరిగించి వెండిగా మార్చడం, ఇతరమైన వాటిని ధ్వంసం చేయడం కనుగొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో చౌర్యానికి పాల్పడింది పాతకాగితాలేరుకునేవాడని తేలింది. అయితే ఈ దొంగలను అంత తేలిగ్గా తీసేయకూడదు. తెర వెనక వేరే వుంటారు. ఫ్రాన్స్‌కు చెందిన ఆంద్రీ మాల్రాక్స్ ఇలాంటి ఘటనల్లో పట్టుబడి ప్రపంచమంతటా ఆయన పేరు మోగిపోయింది. కంబోడియాలో విగ్రహాలను పరిశీలిస్తామంటూ బయలుదేరి ఏకంగా తస్కరించేశాడు. తమాషా ఏమంటే కొన్నేళ్ల తర్వాత ఆయనే ఫ్రాన్స్ సాంస్కృతిక శాఖామంత్రి అయ్యాడు!

ఇవన్నీ చదువుతుంటే ఎన్‌టిఆర్‌తో సహ భారీ తారాగణం నటించిన కృష్ణ సొంత చిత్రం 'దేవుడు చేసిన మనుషులు' గుర్తుకు వస్తుందా? నిజమే! ఆ చిత్రం ఈ అంశంపైనే ఆధారపడి తీశారు. 'ఆలయాలలో వెలుతురు లేదు, ఆకాశంలో చీకటి లేదు, విమానాలలో విహరిస్తుంటే సముద్రాలనే దాటేస్తుంటే గుడిలో ఎందుకు రామయ్యా నిను విడుదల చేస్తాం రావయ్యా' అంటూ దొంగల ముఠా విమానంలో వెళ్తున్న పూజారిని హత్యచేసి విగ్రహాన్ని కాజేయడానికి పథకం వేస్తుంది. తర్వాత ఏవో మలుపులు వుంటాయి గాని ప్రధాన కథ ఇదే. నిజంగానే భారతీయ విగ్రహాల పట్ల ఆకర్షణతో పాటు వాటి విలువ, విశ్వాసాలు కూడా రేటు పెరగడానికి కారణమైనాయి. ఆ విధంగా ఒకప్పటి పరాయి పాలకులు దొరల్లా దోచుకెళితే ఇప్పుడు దొంగలు ఆ పని కొనసాగిస్తున్నారు. చాలా దేశాలు స్వాతంత్ర్యం తర్వాత అపహరణకు గురైన తమ తమ జాతి సంపద జాబితా ప్రకటించాయి. ఆఖరుకు చిన్న పొరుగుదేశమైన నేపాల్ కూడా 1988లోనే తమ శిల్పాల జాబితా ప్రకటించింది. కాని అరవై ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా మనం అలాంటి సమగ్రమైన జాబితా ప్రకటించలేకపోయాము. ఎక్కువగా ప్రస్తావనకు వస్తున్నవాటినైనా తెచ్చుకోవడానికి గట్టి వ్యూహాలు రూపొందించుకోలేకపోయాం. కార్పొరేట్ సంస్థలతో సహ అనేక మంది కళా సేవ పేరిట లోపాయికారిగా ఈ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారు. విదేశాలలో వున్న సంపదను కూడా వశపర్చుకుంటున్నారు.

ఉదాహరణకు ప్రసిద్ధమైన టిప్పు సుల్తాన్ కత్తిని వ్యాపారవేత్త విజయ్ మాల్యా లండన్ వేలంపాటలో కొనుగోలు చేశాడు. అందుకు ఆయన చెల్లించిన మొత్తం కోటిన్నర రూపాయలు. ఈ మాత్రం మొత్తం మన దేశం చెల్లించలేకపోయిందా? అంటే సమాధానం చెప్పడం కష్టం. 1799 మే 4వ తేదీన శ్రీరంగ పట్టణం యుద్ధంలో టిప్పు వీరోచితంగా పోరాడి మరణించిన తర్వాత ఈ ఖడ్గం దొరికింది (ఇప్పటికీ శ్రీరంగ పట్నంలో ఆయన భౌతికకాయం, కరవాలం దొరికిన చోట్లు గుర్తు పెట్టి వుంటాయి). దాన్ని తమ విజయచిహ్నంగా బ్రిటిష్ వారు పట్టుకుపోయారు. యుద్ధంలో ప్రదర్శించిన శౌర్యానికి గాను మేజర్ జనరల్ బైర్డ్‌కు దాన్ని బహూకరించారు. ఆయన వారసులు వస్తువులను వేలం వేస్తుంటే విజయ్‌మాల్యా కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. దీనికోసం 2003 నుంచి తాను ప్రయత్నాలు చేస్తున్నానని ఇక దీన్ని అమ్మే ప్రసక్తి వుండదని మాల్యా ప్రకటించాడు. దీన్ని టిప్పు ప్రార్థనలు



బుద్ధం శరణం గచ్ఛామి!

కోహినూర్ వజ్రం, నెమలి సింహాసనం వంటివే మనం కోల్పోయిన వాటిలో విలువైనవని కొంతకాలం కిందటి వరకూ అనుకుంటుండేవారు. కాని బర్మింగ్‌హాం బుద్ధగా పేరొందిన బుద్ధ విగ్రహం వాటన్నిటికంటే విలువైనదని తాజాగా తేల్చారు.అసలు అమరావతిలోని బౌద్ధ స్థూపాల శకలాలను మొత్తంగా తరలించిన వైనం వింటే ఆశ్చర్యం కలుగుతుంది.బుద్ధుడి జీవిత ఘట్టాలను మనోహరంగా చిత్రించిన ఈ శిల్పాలు ఏడవ శతాబ్ది బీహార్‌కు చెందినవి.19వ శతాబ్దిలో వీటిని తవ్వితీసిన బ్రిటిష్ అధికారులు ఆ వూపులోనే తమ దేశానికి తరలించారు.

శాక్యమునిగా దర్శనమిచ్చే బుద్ధుడినే సుల్తాన్ గ్రంజ్ బుద్ధ అంటారు.తీరా ఇప్పుడీయన బర్మింగ్‌హాం బుద్ధగా మారిపోయాడు.1861లో బ్రిటిష్ రైల్వే ఇంజనీర్ ఈబిహారిస్ దీన్ని కనుగొన్నాడట.2.3 మీటర్ల ఎత్తుగల ఈ కాంశ్య విగ్రహాన్ని తాను "కాపాడి" ఒక వ్యాపారవేత్తకు అమ్మానంటాడు హారిస్. తర్వాత అది బర్మింగ్‌హాం మ్యూజియంకు చేరింది.

చదువుల దేవి గా ఆరాధించబడే సరస్వతి విగ్రహానిది ఇలాంటి కథే. భోజరాజు కళా వికాసం కోసం నెలకొల్పిన భోజశాలకు ఎంతో భక్తిశ్రద్ధలతో ఎవరో బహూకరించిన పాలరాతి విగ్రహం ఇది. కాని తర్వాత బ్రిటిష్ వారి చేతచిక్కి 1886లో వారి మ్యూజియంలో చేరింది.

మూత పడిన మ్యూజియం గదులు

మన దేశపు కళాఖండాలు ఇలా తప్పిపోవడానికి విదేశాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం కూడా ఒక కారణమనే భావన బలంగా వుంది. మన చరిత్రను తెలియజేయడానికంటూ వాటిని తీసుకెళ్లిన తర్వాత భద్రంగా తిరిగి తీసుకురాలేకపోతున్నాము. బ్రస్సెల్స్‌లో ఇలాంటి ఒక ప్రదర్శనను ప్రారంభిస్తూ సోనియా గాంధీ భారత దేశ వారసత్వ సంపదను తాను చూసి సంతోషిస్తుంటే సరిపోదని ఇతరులకూ దాని గురించి తెలుసుకునే అవకాశం కలిగించాలని చెప్పడంపై కూడా అనేక విధాల వ్యాఖ్యలు వచ్చాయి. మన దేశంలోని చాలా మ్యూజియంలలో అనేక గదులను తాళాలు వేసి వుండటం కంటే ఇదే మెరుగని కొందరంటారు.ఢిల్లీ మ్యూజియంలో వున్న వాటిలో కేవలం పది శాతం లోపునే ప్రదర్శనకు నోచుకుంటున్నాయి. కోల్‌కత్తాలో 1165 వస్తువులను ప్రదర్శనకు పెడితే 25 వేల వస్తువులు తాళం వేసి వుంటున్నాయట. ఇదే స్థితి సాలార్‌జంగ్ మ్యూజియంలోనూ పబ్లిక్ గార్డెన్స్‌లోని పురావస్తు మ్యూజియంలోనూ వుంది. అన్నిటిని చూపించకుండా రక్షణ కల్పించడం తప్పు కాదు గాని చాలా చోట్ల విగ్రహాలు ఎండకు వానకు పాడై పోతుంటాయి. ఈ పరిస్థితిని మార్చవలసిందేగాని విదేశాలకు వదిలేసుకోవడం అందుకు పరిష్కారం కాదు కదా?

చేసిన దర్గా ఉత్సవాల సమయంలో మాత్రమే ప్రజల సందర్శనకు వుంచి తక్కిన సమయమంతా బ్యాంకు లాకర్లోనే భద్రంగా వుంచేస్తానని ఆయన స్పష్టం చేస్తున్నారు.

భారత దేశం కోల్పోయిన అపూర్వ వస్తు సంపద వివరాలు ప్రకటించి ఎందుకు వాటికోసం వత్తిడి తేవడం లేదు? పట్టు పట్టడం లేదు. న్యాయపరంగా ఈ పని చేయడం చాలా దీర్ఘకాలం తీసుకునే ఖరీదైన వ్యవహారమని పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ అర్జున్ సేన్‌గుప్తా అంటారు. కాని వేరే ప్రత్యామ్నాయ మార్గాలను ఆయన సూచించడం లేదు. అంటే వీటిని శాశ్వతంగా వదులుకోక తప్పదని మన పాలకులు భావిస్తున్నారన్నమాట. అద్భుతమైన సంపదలన్నీ పోయిన తర్వాత ఇప్పుడు తాము చేయాల్సింది చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కేంద్రం ఉచిత సలహాలిస్తున్నది! మరోవైపున ఈజిప్టు వంటి దేశాలతో పాటు గట్టిగా నిలబడి పోరాడటానికి సిద్ధం కావడం లేదు.

అందుకే ఈ దేశానికి చెందిన అమూల్య సంపదలు విదేశాల గుప్పెట నుంచి విముక్తమై వచ్చే రోజు ఇప్పట్లో వూహించలేము.అసలు దేశాన్ని మొత్తంగా అమెరికా కూటమి లాభార్జనకు అర్పించేందుకు వెనుకాడని పాలకులు కళాఖండాల కోసం పోరాడతారని వూహించడం కూడా కష్టం. పైకి ఏమి మాట్లాడినా అది కేవలం కంటితుడుపుకోసమే. ఈ మధ్యనే బ్రిటిష్ ప్రధాని కామెరూన్ రాక, వ్యాఖ్యలు దాన్నే స్పష్టం చేశాయి. స్వాతంత్ర్య

★



"అవును నేను వాగ్దానం చేశాను. అలాంటి తెలివి తక్కువ ప్రశ్నను ఎందుకడుగుతున్నావు? ఆమె తిరిగి నాకిచ్చిందేమిటి? రెండు ఎద్దులు నూటా ఇరవై రూబుల్స్. ఒక కార్పెంటర్ బెంచి ఇస్తానని ఆమె మామ వాగ్దానం చేశాడు. రెండు ఎద్దులు నా దగ్గర వుంటే, కొత్త సేద్యం చేసేవాణ్ణి. నాకేం దొరికింది. ఒక గొడ్డుపోయిన ఆవు. దాని కోసం జీవితాంతం ఆమెను ప్రేమించాలా?"

పాస్టర్ మాట్లాడలేకపోయాడు. స్రైసిస్‌కు దెయ్యం పట్టుకుందనుకున్నాడు. జవాబు కోసం ఎదురు చూడకుండానే స్రైసిస్ రెచ్చిపోయాడు.

"నీ సంగతి చెప్ప మిస్టర్ ఆకోట్స్ గారూ! నీ భార్య ఇప్పుడు జల్గావాలో వుంది. ఆమె అక్కడ దుస్తుల తయారీ తరగతులను నడుపుతూ వుంది. ఆ విషయం నా బావమరిది చెప్పాడు. నువ్వు శిలువ ముందు నిలబడి వాగ్దానం చేయలేదా భార్యను ప్రేమిస్తానని! ఆ విషయం నీకే బాగా తెలుసు"

నాస్తికుడు

మూలం : ఆండ్రెజ్ యుపిట్స్

స్వేచ్ఛానువాదం : డి.ఆర్.కె.రెడ్డి.

పాస్టర్ ఆకోట్స్ ప్రాచీన బైబిల్ నిబంధనలను తూచా తప్పక అనుకరించాలనుకునే వాడు కాదు. మట్టిముద్ద నుండి ఆదాంను దేవుడు సృష్టించాడనే దాన్ని అంతగా విశ్వసించడు. మోజెస్ యొక్క ఐదు గ్రంథాలను ఒక అందమైన పద్య రూప పురాణం గానూ, కేవలం లాట్వియన్ ప్రజల మధ్య ఒక నమ్మకాన్ని బలపరిచే అవకాశాన్ని సృష్టించేదిగానూ వుంటుందని అతని నమ్మకం. ప్రకృతి శాస్త్రాలను, సాపేక్ష సిద్ధాంతాన్ని, పరిణామ సిద్ధాంతాన్ని అతను వ్యతిరేకించడు. ఎక్కడైతే శాస్త్రం అంతమౌతుందో అక్కడే మతం పుట్టుకొస్తుందని కూడా నమ్ముతాడు. కారణం లేకపోలేదు.

రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభానికి ముందు, అతనొక పెద్ద ఎస్టేటుకు యజమాని. ఆ తర్వాత ఆ భూమంతా ముప్పై కమతాలుగా విభజింపబడి, ఒక కమతంలోని రెండు గదుల ఇంట్లో నివసించవలసి వచ్చింది.

ఆ పాస్టర్ మనసు ఒకనాడు ఆందోళనకు గురైంది. స్రైసిస్ అనే వ్యక్తి యొక్క భార్య దార్తా తన వద్దకొచ్చి తన భార్యపై నిందారాపోణలు చేసింది. భర్తను తాను భరించలేనని, తన ముగ్గురు పిల్లల్తో సహా ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని మొరపెట్టుకుంది. నిజంగా అలా జరిగితే, తన వ్యక్తిత్వానికి, గౌరవానికి భంగకరమని పాస్టర్ భావించాడు. అయినా, తనపై ప్రజలకు ఇది వరలో వున్న గౌరవ మర్యాదలు, ఇప్పుడు అంతగా లేవని కూడా తనకు తెలుసు. ఏదేమైనా, దార్తా చర్చి ప్రార్థనలకు తప్పకుండా హాజరయ్యే వ్యక్తి. పైగా క్రమంగా హాజరయ్యే ఇరవై ముగ్గురు మహిళలపై ఆమె ప్రభావముంది. ఏది ఏమైనా కుటుంబ కలహాలను తీర్చే బాధ్యత తనపై వుంది.

మరునాడు ఉదయం తన ముందు హాజరు కమ్మని స్రైసిస్‌కు కబురంపాడు. అయితే స్రైసిస్ ఎలాంటివాడో తనకు బాగా తెలుసు. 1905లో విప్లవ కాలంలోని దినాలు స్మరణకు వచ్చాయి. కొందరు చర్చివేదిక నుండి తన గౌనును పట్టుకుని బయటకు లాగి తరిమికొట్టినప్పుడు, దగ్గర్లోనే వున్న స్రైసిస్, చుట్ట కాల్చుకుంటూ చూసీ చూడనట్లు అలాగే వుండడం తాను గమనించాడు. ఆ తర్వాత ఒకనాడు విప్లవకారులుగా భావింపబడ్డ వారికి చర్చిలో పాస్టర్ పవిత్రోపదేశాన్ని ఇచ్చే సమయంలో, వారిలో ఒకడుగా వున్న స్రైసిస్, లేవకుండా గోడకానుకుని అలాగే కూర్చుండిపోయాడు. అప్పుడు అతనిపై యాభై కొరడా దెబ్బలు వేసినా చలించలేదు. ఇప్పుడు అతనిపై స్త్రీలు ఏవేవో వదంతులను ప్రచారం చేశారు. అతడు వామపక్ష అభ్యర్థులకు తన ఓటు వేశాడని, కమ్యూనిస్టుల మీటింగులలో చూశామని గుసగుసలాడుకున్నారు. అయినా అతనితో మాట్లాడక తప్పదనుకున్నారు పాస్టర్.

స్రై సిస్ నోట్లో చుట్టను పెట్టుకుని నిర్లక్ష్యంగా రావడం చూసిన పాస్టర్ కోపంతో ముఖం మాడ్చుకున్నాడు. స్రైసిస్ గదిలోనికి రావడానికి ముందు చుట్టను పారేసి, టోపీని చేతిలోకి తీసుకున్నాడు. లోపలికి వచ్చి బెడ్‌రూమును ఆత్రుతతో పరిశీలించడం మొదలుపెట్టాడు.

"ఏం చూస్తున్నావ్ స్రైసిస్?" పాస్టర్ అడిగాడు.

"ఇక్కడ నుండి గోశాల ఇరవై అడుగులు వుంటుందా అని చూస్తున్నాను"

ఆ తలతిక్క సమాధానం పాస్టర్‌కు నచ్చలేదు.

"నీతో మాట్లాడేందుకు పిలిపించాను. నీవు తాగుడుకు అలవాటు పడ్డావని నాకు సమాచారం వచ్చింది. మిగతా చెడు అలవాట్లు పక్కకి పెట్టినా తాగుడు వల్ల నీ ఆరోగ్యం పాడైపోదా?"

"నా ఆరోగ్యం గురించి నువ్వేమీ బాధ పడకు ఫాదర్. మిగతా దానికంటే వోడ్కా చాలా మంచిది. నేను తాగేటప్పుడు నాకు మంచి ఆహారం అవసరం. అయితే నా భార్య ఒక బ్రెడ్‌ను టేబుల్‌పై పెడుతుంది"

"ఓహో! జాతీయ సంరక్షణ వ్యవహారాన్ని గురించి వినాలనుకున్నావా? చూడు, ప్రస్తుతం వోడ్కాపై ప్రభుత్వ గుత్తాధిపత్యం వుంది. అందువల్ల దానిపై మేము పెట్టే ఖర్చు, పైసలు ప్రభుత్వానికి పోతాయి కదా! ప్రభుత్వానికి జాతీయాదాయం లేకుండా వుండాలని నీ కోరికా చెప్పు"

ఈ చర్చ ప్రమాదకరమైన పరిస్థితికి దారి తీస్తుందని భయపడి దృష్టిని రాజకీయ, ఆర్థిక వ్యవస్థ నుండి మత ధర్మశాస్త్రం వైపు మరల్చాలని పాస్టర్ అనుకున్నాడు.

"పవిత్ర ధర్మ సూత్రాలు చెప్పేదేమంటే ఎక్కువగా తిని, ఎక్కువగా తాగేవాడు స్వర్గానికి వెళ్లలేడు"

"అలాగైతే నోవానే తీసుకో. దేవుడు ఆయన్ను వరద నుండి కాపాడాడు. ఆ నోవానే అడపాదడపా మద్యం సేవించడాన్ని దేవుడు

మరునాడు ఉదయం తన ముందు హాజరు కమ్మని స్టైసిస్‌కు కబురంపాడు. అయితే స్టైసిస్ ఎలాంటివాడో తనకు బాగా తెలుసు. 1905లో విప్లవ కాలంలోని దినాలు స్మరణకు వచ్చాయి. కొందరు చర్చివేదిక నుండి తన గౌనును పట్టుకుని బయటకు లాగి తరిమికొట్టినప్పుడు, దగ్గర్లోనే వున్న స్టైసిస్, చుట్ట కాల్చుకుంటూ చూసీ చూడనట్లు అలాగే వుండడం తాను గమనించాడు. ఆ తర్వాత ఒకనాడు విప్లవకారులుగా భావింపబడ్డ వారికి చర్చిలో పాస్టర్ పవిత్రోపదేశాన్ని ఇచ్చే సమయంలో, వారిలో ఒకడుగా వున్న స్టైసిస్, లేవకుండా గోడకానుకుని అలాగే కూర్చుండిపోయాడు.

అంగీకరించాడు"

పాస్టర్ కోపంతో టేబుల్‌ను గుద్ది "స్టైసిస్ నువ్వు నాస్తికుడివి"

"ఏంటి? నువ్వు అన్నదేంటో నాకు అర్థం కాలేదు. అది ఏదో వృత్తి అయితే నాకు దాంతో సంబంధం లేదు. కలప కోసం చెట్లను నరికే పనిలో వున్నాను. కావలిస్తే నా బావమర్దిని అడుగు"

పాస్టర్ ఆ నాస్తికుడిపైపు తేరిపార చూసి చర్చను అతని కుటుంబ జీవితంపై మరల్చాడు.

"నువ్వు నీ కుటుంబ జీవితాన్ని నాశనం చేస్తున్నావు. నీ భార్య నా దగ్గరకొచ్చి ఫిర్యాదు చేసింది"

"నాకు తెలుసు. ఆ విషయాన్ని అంత తీవ్రంగా తీసుకోవద్దు. స్త్రీలు ఎలాంటివారో నీకు తెలియదా? నాకు తెలుసు స్త్రీ పైన చెయ్యి ఎత్తకూడదని. అయినా ఆమె అంత మంచిదనా? ఇంట్లో వున్న నా పిండి, పంది మాంసం ఏమయ్యాయి? నేను తలుపేసుకున్నాక ఆమె తన ఒక్కదానికోసం రొట్టెలు చేసుకుంటూ వుంది"

'ఆ విషయం నాకు తెలియదు. ఆమె చెప్పలేదు"

"నీకు అంతగా ఆసక్తి వుంటే మా యజమానురాల్ని అడిగి వుండవచ్చు. ఏమీ తెలుసుకోకుండా నా కాలాన్నంతా వ్యర్ధ పరిచావు"

"చూడు, నీ భార్యపై నీ ప్రవర్తన విచారకరమైన విషయమే కాకుండా చట్ట వ్యతిరేకం కూడా. చర్చిలో వివాహ సమయంలో భార్యను జీవితాంతం ప్రేమిస్తానని వాగ్దానం చేశావు. ఆమెను ఏ మాత్రం ప్రేమించడం లేదని నాకు తెలిసింది. ఆ విధంగా నీ వాగ్దానాన్ని తుంచి వేశావు. నిజంగా చెప్పు. ఆమెను ప్రేమిస్తానని వాగ్దానం చేశావా లేదా?"

స్టైసిస్ కళ్లు ఎరుపెక్కాయి. "అవును నేను వాగ్దానం చేశాను. అలాంటి తెలివి తక్కువ ప్రశ్నను ఎందుకడుగుతున్నావు? ఆమె తిరిగి నాకిచ్చిందేమిటి? రెండు ఎద్దులు నూటా ఇరవై రూబుల్స్. ఒక కార్పెంటర్ బెంచి ఇస్తానని ఆమె మామ వాగ్దానం చేశాడు. రెండు ఎద్దులు నా దగ్గర వుంటే, కొత్త సేద్యం చేసేవాణ్ణి. నాకేం దొరికింది. ఒక గొడ్డుపోయిన ఆవు. దాని కోసం జీవితాంతం ఆమెను ప్రేమించాలా?"

పాస్టర్ మాట్లాడలేకపోయాడు. స్టైసిస్‌కు దెయ్యం పట్టుకుందనుకున్నాడు. జవాబు కోసం ఎదురు చూడకుండానే స్టైసిస్ రెచ్చిపోయాడు.

"నీ సంగతి చెప్పు మిస్టర్ ఆకోట్స్ గారూ! నీ భార్య ఇప్పుడు జల్గావాలో వుంది. ఆమె అక్కడ దుస్తుల తయారీ తరగతులను నడుపుతూ వుంది. ఆ విషయం నా బావమరిది చెప్పాడు. నువ్వు శిలువ ముందు నిలబడి వాగ్దానం చేయలేదా భార్యను ప్రేమిస్తానని! ఆ విషయం నీకే బాగా తెలుసు"

పాస్టర్ లేచి టేబుల్‌పై గుద్ది దానిపై రంధ్రాలు చేయాలని కసితో ఊగిపోయాడు. "మిస్టర్ ఆకోట్స్, నీ భార్య " ఈ పదాలు నిజంగా దైవ దూషణం. తన చర్చి ఆసనంపై కఠోరమైన ధిక్కారం" అని అనుకుని ఇంకొక విషయాన్ని లేవనెత్తి తన గౌరవం నిలుపుకోనేందుకు అవకాశం వుందని అనుకున్నాడు. అదే దేశభక్తి. దేశ భద్రత. కోపాన్ని దిగమింగి ప్రతి పదాన్ని నొక్కి చెప్పే ప్రయత్నం చేశాడు.

"నువ్వు చెప్పిందంతా విన్న తర్వాత నువ్వు ఒక దుర్నీతిమయమైన పాపాత్ముడవని తెలిసింది. నీ తప్పును క్షమించమని అడిగి వుంటే క్షమించే వాడిని. నువ్వు పూర్తిగా అవినీతి పరుడవు. నువ్వు ఒక సోషలిస్టువైనా, కమ్యూనిస్టువైనా కావచ్చు. నిన్ను ఒక ప్రత్యేక ప్రభుత్వ సంస్థకు అప్పగించాల్సి వుంది. నిజం చెప్పు. నువ్వు ఎవరికి సేవ చేస్తున్నావు. వారెంత ముట్టజెప్తున్నారు?"

"వారు బాగా చెల్లిస్తారా? నేను ఇంతవరకు దాన్ని గురించి ఆలోచించలేదు. కలప కొట్టినందుకు కాగర్దు నాకు నూటయాభై చెల్లిస్తాడు. గత ఎండాకాలంలో ఒక గుంత తవ్వినందుకు పది చెల్లించారు. అప్పుడు ఒళ్లంతా హూనమైపోయింది. మిస్టర్ ఆకోట్స్ ఆ వ్యాపారంలో ఎలా ప్రవేశించాలో చెప్తావా. ఆ విషయాలు నీకు బాగా తెలుసు"

"నాకా"

"అవును నిజంగానే. ప్రతి ఆదివారం మత బోధ చేస్తావు. నెలలో ఎంత సంపాదిస్తున్నావు?"

"నీకేమైనా పిచ్చిపట్టిందా?"

"అవును. నీవు ఎందుకు చెప్పవో నాకు అర్థమైంది. వ్యక్తి సంపాదించే ప్రతి వెయ్యికి ఆదాయ పన్ను డిపార్టుమెంట్ కన్నేసి వుంటుంది"

మాటలు రాక విపరీతమైన కోపంతో ఫాదర్ "వెళ్లిపో దైవద్రోహి" అని అరిచాడు.

కానీ స్టైసిస్ అదేమీ పట్టించుకోలేదు.

"కెరెన్స్కీ అధికారంలో వున్నప్పుడు, జారు చక్రవర్తి నికోలస్ 2 వున్నప్పుడు ఎంత సంపాదించావు?"

ఫాదర్ రెండు చేతులను ఆ నాస్తికుని గుండెలపై అదిమిపట్టి "ఇంకొక్క మాట మాట్లాడితే ఏం చేస్తానో నాకే తెలియదు"

అయినా స్టైసిస్ "ప్రతి సంవత్సరం సెయింట్ జార్జి రోజున ఇంకొక యజమాని వద్దకు పనికిపోతాను. కానీ నువ్వు పోవు. నాకు ఎంతమంది యజమానులున్నారో అంతమంది నీకూ వున్నారు. మనిద్దరం కూడా పనివాళ్లమే. ఈ విషయంలో నేను అంత బాగా చెప్పలేను. అలా చెప్పడంలో ఒక అర్థం వుందనుకుంటాను"

ఫాదర్ కోపంతో "వెంటనే బయటికెళ్లిపో నాస్తికుడా"

ఒక నిమిషం తర్వాత ఆ నాస్తికుడు బయటకడుగేశాడు. అతను బయట కుక్కపిల్లతో ఆడుకోవడం కిటికీ నుండి పాస్టర్ చూశాడు. అదే సమయంలో వంటగత్తె ఆయన్ను భోజనానికి పిలిచింది. వెంటనే భోజనశాలకు వెళ్లి టేబుల్‌పై వొరిగి పోయాడు. భోజన సమయం దాటిపోయేంత వరకు లేవలేదు.

★

వికాసం

వ్యాయామం వాయిదా పడుతోందా!

'ఎట్టి పరిస్థితుల్లోను రేపటి నుంచి వ్యాయామం చేయాల్సిందే' అని శపథం చేసే మహిళలెందరో. తీరా వారనుకున్న రేపు వచ్చేసరికి ....వ్యాయామం వాయిదా పడిపోతుంది. పని ఒత్తిళ్లు, సమయం కుదరకపోవడం...ఇంకొందరికి బద్ధకం. ఆ సమయానికి ముసుగుపెట్టిన దుప్పటిలోంచి బయటికి రాబుద్ధి కాదు. కారణం ఏదైతేనేం వాయిదా మాత్రం వెక్కిరిస్తూ కనిపిస్తుంది. ఉదయాన్నే ఓ గంటసేపు వాకింగ్‌కు వెళ్లడానికి కూడా కుదరని వారు చాలామందే వుంటారు. అలా వీలుకానివాళ్లు కూడా రోజువారీ పనులద్వారానే శరీరానికి కావాల్సిన కొంత వ్యాయామం అందించే చిట్కాలు, సూచనలు కొన్ని వున్నాయి. అవేంటో చూద్దామా...

మనం స్నేహితులకు, బంధువులకు ఫోన్ చేయాల్సి వస్తే ఏం చేస్తాం? హాయిగా ఏ కుర్చీలోనో, సోఫాలోనో ... వీలైతే మంచంమీదో సెటిలైపోయి ... కుదిరితే పండుకుని మాట్లాడుతుంటాం. ఇకనుంచి కుర్చీలు, సోఫాలు, మంచాలకు బైబై చెప్పేసేయండి. పెరట్లోనో, బాల్కనీలోనో అటూ ఇటూ నడుస్తూ మాట్లాడండి. అదేనండీ! అదేదో ఫోన్ యాడ్‌లో చెప్తారుకదా. వాక్ అండ్ టాక్ అని అలాగన్నమాట. చల్లగాలికి చల్లగాలీ అందుతుంది శరీరానికి వ్యాయామమూ అవుతుంది. ఆఫీసులోకూడా అంతే. మీ కొలీగ్స్‌తో మాట్లాడాల్సి వస్తే గబుక్కున ఇంటర్‌కమ్ మీదకు చేయివెళ్లిపోతుందికదా. ఆ అలవాటు మార్చుకొని స్వయంగా వెళ్లి విషయం చెప్పేయండి. ఇలా రెండంగలు వేయడం వల్ల మన శక్తీ ఖర్చవుతుంది. స్వయంగా వెళ్లి చెప్పడం వల్ల పని కూడా సులభంగా అవుతుంది.

✳వాహనం వుందా! అయితే దాన్ని మీరే వారానికోసారి శుభ్రం చేసుకోండి. దీనివల్ల డబ్బూ ఆదా. అలాగే వారానికోసారి బస్సులో వెళ్లండి. ఎందుకంటే మనం బస్‌స్టాప్ వరకు నడిచివెళతాం. అలాగే బస్సు దిగిన దగ్గర నుంచి ఆఫీసు వరకు నడిచివెళతాం. దీనివల్ల వ్యాయామమే కదా.

✳డాక్టర్ దగ్గరకెళ్లామనుకోండి. నిరీక్షణ తప్పదు. ఏం చేస్తాం? అక్కడ టేబుల్‌మీదున్న హెల్త్ మ్యాగజైన్లు తిరగేస్తూ కూర్చుంటాం. అలా కాకుండా ఆ పరిసరాల్లోనే అటూ ఇటూ నడవండి. అలా వీలవకపోతే కనీసం నిటారుగా కూర్చుని కాళ్లు ఆడిస్తుండండి. రెస్టారెంట్లకు వెళ్లినప్పుడు కూడా ఇలాగే చేయొచ్చు. ఈ చిన్నపాటి కదలికలవల్ల కూడా మన శక్తి ఖర్చవుతుంది.

✳అదేపనిగా వాకింగ్ చేయాలంటే కొంచెం బోర్‌గానే వుంటుంది. అందుకే పిల్లలను తీసుకొని ఏ పార్క్‌కో, ఎగ్జిబిషన్‌కో వెళ్లామనుకోండి. సరదాగా వ్యాయామం అయిపోతుంది. ఈ పని రోజూ చేయలేం కనుక వారానికోసారి పెట్టుకుంటేసరి. పిల్లలూ సంతోషిస్తారు. ఆకాసేపు వారితో సంతోషంగా ఆడుతూ, మాట్లాడుతూ గడపడం వల్ల వారికీ మీకూ మధ్య బంధం మరింత బలపడుతుంది. మీకూ వ్యాయామం చేసినట్టు వుంటుంది. ఆ పచ్చదనం, పిల్లగాలి మనలో తెలీని ఉత్తేజాన్నిస్తాయి. వారం రోజులకు సరిపడా తాజాదనం మనకు అందుతుంది. తెలిసి తెలిసి ఎవరైనా దీన్ని మిస్సవుతామా చెప్పండి.

✳మనం షాపింగ్‌కో, కూరగాయలు తేవడానికో వెళ్తానే వుంటాం. అది నడిచి వెళ్లడం మంచిది. పైగా అక్కడ మనకు ఎస్కలేటర్లు, లిఫ్టులు కనిస్తుంటాయి. వాటిని చూడగానే చటుక్కున ఎక్కేస్తుంటాం. అలా మన పని త్వరగా అయిపోతుందనే అనుకుంటాంగానీ... మెట్లు వుపయోగించాలనుకోం. ఇకనుంచి గుర్తుచేసుకుని మరీ మెట్లు వాడండి. సూపర్‌మార్కెట్టుకెళ్లినా అంతే. సమయం వుంటేగనుక ఓసారి అంతా కలియతిరిగి చూచిన తర్వాత మొదటి నుంచి మనకు కావాల్సినవి తీసుకుంటే మంచిది అయితే వీటిని చక్రాల బండిలో వేసుకోకుండా బుట్టలో వేసుకుని తెచ్చుకోవడం మంచిది.

ఇంట్లో ఖాళీగా వున్నప్పుడు శరీరాన్ని మంచానికి అప్పచెప్పకుండా కూర్చుని టీవీ చూడడం నయం. నిజంగా ఈ పని చేయడం వల్ల కొన్ని క్యాలరీల శక్తి ఖర్చవుతుంది. అలా కూర్చునే కాళ్లూ చేతులూ ఆడిస్తూ వుండొచ్చు. ఎన్‌సిసి పిల్లలు చేసినట్టు కాళ్లూచేతులూ ముందుకు వెనక్కూ ఆడిస్తూ ఆగదిలోనూ నడవొచ్చు.

✳పనిమనిషి రాదు అని తెలిస్తే చాలు. మన మూడంతా పాడైపోతుంది. సణుగుడు, గొణుగుడు మొదలౌతుంది. తిట్టుకుంటూ అత్యవసరమైన పనులు మాత్రమే చేసుకుంటాం. మిగతాది రేపటికి ఆమెకోసం అట్టేపెడతాం. అలా చేయకుండా మన పనులు మనమే చేసుకుంటే మనకే మంచిది. అలాగే ఆరోజు బట్టలు ఉతికేసి మిద్దెమీద వేసిరండి. మెట్లెక్కడం ఉపయోగమే కదా. ఇంటిని మీరే స్వయంగా తుడవండి. మోకాళ్లు నొప్పులనిపించినా నాలుగు రోజులు చేస్తే అదే అలవాటైపోతుంది.

✳ఇంట్లో ఏ కొంచెం ఖాళీ స్థలం వున్నా మొక్కలు పెంచడం మరువకండి. మనకు కూరగాయలు, పూలు అందుతాయి. వాటి మంచి చెడ్డ చూస్తున్న మనకు వ్యాయామమూ అవుతుంది. ఒకవేళ ఫ్లాట్‌లో వుండేవారైనా సరే కుండీల్లో మొక్కలు పెంచొచ్చు. వాటికి నీళ్లుపోయడం, నాచు పీకేయడం, మంచీ చెడ్డా చూడడం చిన్న విషయం కాదు.

✳పిల్లలతో ఆడుకోవడం వల్ల మన శరీరానికి ఎంత వ్యాయామం లభిస్తుందో తెల్సా. చిన్నారులు అలసిపోయేదాకా ఆడుకోవడం వల్లే వారు రాత్రుళ్లు హాయిగా నిద్రపోతారు. మనకు కూడా అంత గాఢనిద్ర పట్టాలంటే వంటికి అంత శ్రమ, అలుపు అవసరం. అందుకే వీలైనంతగా ... ఏపనిలో వున్నా శరీర భాగాలకు పని చెప్పుండాలి. ఆఖరుకు వంట చేస్తున్నప్పుడు కూడా రేడియోలో పాటలు వింటూ కాళ్లూ చేతులూ ఆడించడం కూడా వ్యాయామమే. ఖాళీగా మాత్రం వుంచదకూడదు. దాంతో ఏదోవిధంగా మనకు వ్యాయామం లభిస్తుంది.

- కె.చరిత

నవ్వుల్ - పువ్వుల్

సిగరెట్టు

డాక్టర్ : మీకు సిగరెట్టు తాగే అలవాటుందా?

పేషంట్ : లేదండి

డాక్టర్ : అయితే ఒక్కక్షణం ఇక్కడే వుండండి. నేను సిగరెట్టు తాగి వస్తాను.

తుపాకీ

రాజేష్ : ఇది చాలా అరుదైన తాపాకీ సార్. కాకతీయుల కాలం నాటిది.

జార్జి : ఆ కాలంలో తుపాకులు లేనేలేవుగా.

రాజేష్ : అవును సార్. అందుకే అరుదైన తుపాకీ అన్నాను.

నవ్వు

విజయ్ : ఏమిటి అజయ్! విరగబడి నవ్వుతున్నావ్?

అజయ్ : కాదు బ్రదర్. నవ్వు రాని ఈ జోక్‌ను ఎడిటర్ ఎలా ప్రచురించాడా' అని నవ్వుతున్నాను.

ఫొటో

సుబ్రహ్మణ్యం : నీ ఫొటో పేపర్లో వేశారటగా!

రత్నాకర్ : అవును. మొన్న పదోతరగతి పరీక్షల్లో స్టేట్ మొత్తంలో నేనొక్కడ్నే తప్పానట. అందుకని ఫొటో వేశార్లే!

దోమ

విశ్వం : మీ దగ్గర దోమల మందు ఉందా ?

షాపు ఓనర్ : ఉందండి

విశ్వం : ఆ మందుతో దోమలు చనిపోతే ఆ పాపం నీదా? నాదా?

షాపు ఓనర్ : ఎవ్వరిదీ కాదు

విశ్వం : అదెలా?

షాపు ఓనర్ : అసలు ఈ మందుకు దోమలు చచ్చే ప్రశ్నే లేదు.

- డి.వై రాజు, గణపవరం.

లక్ష

వాసు : నాకు అర్జంటుగా లక్ష రూపాయలు కావాలి.

బోసు : అయితే ఏం చేద్దామనుకుంటున్నావు?

వాసు : మంచి అమ్మాయిని చూసి పెళ్లి చేసుకుందాం అనుకుంటున్నాను.

తిరగేసి

(అంబులెన్స్ డ్రైవర్ ఆనందానికి, అతని మిత్రుడు రాజుకు మధ్య సంభాషణ)

రాజు : అదేమిట్రా హనీమూన్‌కెళ్లే కారుమీద 'హనీమూన్' అని రివర్సులో రాయించావు?

ఆనందం : మరేం లేదురా. అంబులెన్స్ మీద రివర్సులో అంబులెన్స్ అని రాసుంటుంది కదా! అందుకు.

కొత్త శీర్షిక

మురారి : మీరు కొత్తగా ప్రారంభించబోయే పత్రికలో వినూత్న శీర్షికలు ఉంటాయన్నారు. ఏంటవి?

అవినాష్ : మరే. గల్లీలో గొడవ, వంటింట్లో వినోదం, ఇంట్లో ఇరకాటం... వగైరా.

ఓ. శివరామకృష్ణ, విజయవాడ.

ఇలా చేయలేవా?

ప్రేమానందం : సార్ మీ అమ్మాయిని ప్రేమించి పెళ్లాడాలనుకుంటున్నాను.

అహోబిలం : ఏం పాపం. ప్రేమించకుండా చేసుకోలేవా!

హత్య

లాయర్ : ఏమయ్యా అయితే నువ్వామెను హత్య చేయలేదంటావ్?

ముద్దాయి : చిత్తం సార్! నేను చేయలేదు.

లాయర్ : ఆల్‌రైట్, నువ్వీమె చనిపోయిన రోజుగానీ, ఆ మర్నాడు గానీ సినిమాకు వెళ్లావా?

ముద్దాయి : చంపినరోజు మాత్రం వెళ్లలేదండి.

అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం, శేరిలింగంపల్లి.

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

చుక్కల్లో చిక్కినదెవరోచ్?

బుజ్జాయిలూ... ఇక్కడ బోలెడన్ని చుక్కలు కనిపిస్తున్నాయా! వీటిలో ఎవరో చిక్కుకున్నారంట. అదెవరో తెలియాలంటే..... 1 నుంచి 55 వరకు చుక్కలను వరుసగా కలిపేయండే. మరి ఆలస్యమెందుకంట?

నేర్చుకుందాం



ఏమేం వున్నాయి?

చిన్నారులూ! ఈ ఫొటో చూస్తుంటే ఏమనిపిస్తుంది? కొన్ని జంతువుల శరీరభాగాలను అతికిస్తే ఈ వింత జంతువు తయారైనట్టుగా కదూ. ఇంతకీ ఆ జంతువులు ఎన్ని? ఏమేంటి?



జవాబు: కేనాన్, ఏనుగు, ఒంటె, ఆవు, జీబ్రా.

తప్పులేంటి?

హాయ్! ఈ బొమ్మలో రెండు తప్పులున్నాయర్రా. కావాలనే ఆర్టిస్టు అంకుల్ అలా చేశారు. మరి అవేంటో కనిపెట్టి చెప్పాల్సింది మీరే. తెలీకపోతే మాత్రం మా జవాబుతో పోల్చుకోండే.



జవాబు: 1. విండ్ మిల్ రెక్కలు మరీ పెద్దగా వున్నాయి. 2. రెక్కలమీద మెట్లు వున్నాయి.



దారి కనిపెట్టండి

బుజ్జాయిలూ... ఇక్కడ ఫొటోలో మీలాంటి బాబు ఒకడు వున్నాడు కదా. ఆ బాబు మొక్కలకు నీళ్ల పోయడానికి వచ్చాడు. కాకపోతే బోలెడన్ని గజిబిజి దారులు కనిపించాయి. ఇంతకీ ఏదారిలో వెళితే మొక్కలకు నీళ్ల పోయగలడు? కాస్త సాయం చేయాలోయ్ మీరు.

పాప ఎక్కడ?

ఇక్కడే ఎక్కడో పాప వుండాలర్రా! మీకుగానీ కనిపించిందా? లేదా? పులి మాత్రమే కనిపిస్తోందా? బాగా పరిశీలనగా చూడండి. పాప కూడా ఇక్కడే ఎక్కడో కనిపిస్తుంది. ఒకవేళ కనిపించిందో వాళ్ల అమ్మమ్మకు అప్పచెప్దాం. సరేనా!

జవాబు: పులి ఎడమ కంటి దగ్గరే పాప కన్ను కూడా వుంది. ఇప్పుడు పాప కనిపించిందా?!

ఎక్కడ దాక్కున్నాయి?

హలో... ఇక్కడ బొమ్మలో కొన్ని వస్తువులు, ప్రాణులు, తినుబండారాలు దాక్కున్నాయి. అవి ఎక్కడెక్కడో కనిపెట్టి చెప్పాలి. ఇంతకీ మీరు గుర్తించాల్సింది ఏమేంటంటే...

షార్క్ చేప, ఎలుక, హ్యాట్, చేప, ఫుట్‌బాల్, క్యారెట్, కళ్లజోడు,పెన్సిల్, సూది, రాకెట్, స్పూన్, పక్షి, రంపం, పెయింట్ బ్రష్, సాక్స్, పుస్తకం, బాణం మొన, కేక్.

రంగులు పులిమేద్దాం

మాటల కోట - 13

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

■	1	2	3	■	4	5		■
6	■	7		■	8		■	9
10	11	■	12	13		■	14	
15			■		■	16		
■	■	17		■	18		■	■
19	20		■	21	■	22	23	24
25		■	26		27	■	28	
	■	29		■	30	31	■	
■	32			■	33			■

నిలువు :

2. కిందనుంచి దగ్గర, సమీపంలో (2)
3. చెల్లా చెదురయిన అల, తరంగం (3)
4. స్త్రీ (3)
5. ఆంగ్లేయుల ప్రేమ (2)
6. బలమైన కోరిక (3)
9. ఇంటి పంచల్లోనూ, ముంగిటా ఉండేవి ఏకవచనంలోనూ గజిబిజి అయింది (3)
11. కిందనుంచి సాధారణానికి మించి, అధికంగా (2)
13. కింద నుంచి ప్రవహించిన సెలయేరు (2)
14. జిట్టెకూ మూరకు మధ్యన ఉండే పాత కొలత (2)
16. తువ్వాలు కింద నుంచి భుజం మీదకు చేరింది (3)
19. కంది పప్పుకు మాతృ రూపం (3)
20. కిందనుంచి ఇనుప కడ్డీతో పెట్టేది (2)
21. నీరే (2)
23. దారి మార్చిన ఆధారం, రక్షణ (2)
24. చందమామ రావె! (3)
26. ద్రావకం మందు, తెలుగోళ్ల టానిక్ (3)
27. పదునైన (3)
31. మొక్క నాటే ప్రాంతం (2)

అడ్డం

1. ఆ దరి (3)
4. ఆలోచన, గుర్తుచేసుకొను (3)
7. ప్రేమకోసమై దీన్లో పడ్డాడని పాతాళభైరవి పాట (2)
8. విసరు (2)
10. వెలుగు (2)
12. ఆడ జింక (3)
14. ఆలస్యం (2)
15. ధ్వనికి రాత ప్రాథమిక రూపం చెల్లాచెదురయింది (3)
16. అవకాశం, సౌకర్యం ((3)
17. ఆవు అటునుంచి ఇటు నడుస్తోంది (2)
18. ఎండిపోయిన, వాడిపోయిన (2)
19. దారిమార్చిన పాపం (3)
22. అటునుంచి ఇటయిన భవిష్యత్తు (3)
25. వాదనే తగ్గిపోయి దారి మార్చింది (2)
26. రోషం, కోపంతో సహాయ నిరాకరణ (3)
27. లోతైన బురద గుంత (2)
29. పులుసు, అరవోళ్ల సాంబారుకు తెలుగు రూపం (2)
30. తవ్వేందుకూ, ఎత్తేందుకు ఉపయోగించే కట్టె తొడిగిన ఇనుప చేట దారి మార్చింది (2)
32. మాట ఎటెటో పోయింది (3)
33. తనఖా (3)

మాటలకోట - 12 జవాబు

1 ప్ర	2 కా	శం	■	3 వ	■	4 ను	5 రా	6 ఇ
7 కో	క	■	8 నం	ర్త	9 వ	■	10 సి	ను
పం	■	11 న	వి	మా	యా	12 నం	■	ము
■	13 కం	ది	■	నం	■	14 దా	15 సి	■
16 వె	ద	■	17 క	■	18 ళ	■	19 గ్గ	మొ
■	20 కం	21 రం	■	22 భూ	■	23 వ	రి	■
24 ని	■	25 హ	26 రి	త	27 వ	నం	■	28 ఇ
29 శా	30 శా	■	31 వి	కా	రం	■	32	రు
33 ని	వా	ళి	■	లం	■	34 ప	రా	కు

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్
కలంస్నేహం, బాలనేస్తాలు, మోటూరు హనుమంతరావు భవన్, 21/1.
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: విజయలక్ష్మి
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: జడ్.పి.గరల్స్ హైస్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పేపర్ చదవడం, కలం స్నేహం చేయడం
చిరునామా: విజయలక్ష్మి
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పేరు: ఎస్. స్వాతి
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: ట్రినిటీ మోడల్ హైస్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, టీవీ చూడడం
చిరునామా: ఎస్. స్వాతి
డాటరాఫ్ : సత్యనారాయణ
ప్రగతి నగర్, పెద్దపల్లి, కరీంనగర్.

పేరు: ఎన్.విజయ
చదువు: 1వ తరగతి
వయస్సు: 5 సం॥
స్కూలు: చాణక్య స్కూల్
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: పాటలు పాడడం, టీవీ చూడడం, పేపర్ చదవటం
చిరునామా: ఎన్.విజయ
డాటరాఫ్ : ఎన్. శ్రీనివాసులు
రాజనగరం, వనపర్తి.

పేరు: మార్త జ్యోతి
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: యు.పి.ఎస్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, జోక్స్ చెప్పడం
చిరునామా: మార్త జ్యోతి
డాటరాఫ్ : దశరథం
మెయిన్ రోడ్, కర్కపల్లి, గణపవరం, వరంగల్.

పేరు: టి.స్వాతి
చదువు: 7వ తరగతి
వయస్సు: 13సం॥
స్కూలు: జడ్.పి.గరల్స్ హైస్కూల్
లక్ష్యం : ఇంజినీర్ కావడం
హాబీలు: కబడ్డీ ఆడడం, కలం స్నేహం చేయడం
చిరునామా: టి.స్వాతి
డాటరాఫ్ : టి. శివారెడ్డి
మార్కాపురం, ప్రకాశం.

పేరు: మీరిపల్లి స్వాతి
చదువు: 6వ తరగతి
వయస్సు: 12సం॥
స్కూలు: ప్రాథమికోన్నత పాఠశాల
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవటం, గార్డెనింగ్
చిరునామా: మీరిపల్లి స్వాతి
6వ తరగతి, ప్రాథమికోన్నత పాఠశాల,
కర్కపల్లి, గణపవరం, వరంగల్.





లెన్స్‌లో హంపి

బొమ్మలు బాగా తీస్తుందని ఇంటి పేరు కోల తీసేసి బొమ్మలు తగిలించారు కష్టమర్ దేవుళ్లు. మదనాచారి కాడ ఫొటోగ్రఫీలో ఓనమాలు నేర్చుకుని, హైదరాబాద్ రాజన్ వద్ద మెళకువలు నేర్చుకున్నాడు. 1984లో స్వంతంగా స్టూడియో పెట్టుకుని, నూతనంగా మరింత అందంగా కనిపించేలా బొమ్మలు తీయసాగాడు. అందుకే అమ్మాయి పెళ్లి చూపుల ఫొటోలు కావాలంటే కేరాఫ్ కోదాడ అంజలి స్టూడియోనే. ఏ డిగ్రీలు, డిప్లొమాలు లేకున్నా జె.ఎన్.టి.యు. హైదరాబాద్ వారు ప్రతి ఏడాది నిర్వహించే ఫొటోగ్రఫీ పోటీల్లో వరుసగా ఆరు సార్లు ప్రథమ బహుమతి పట్టుకొచ్చాడు. రాజన్ శిష్యులతో కలిసి 2007లో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఐదు రోజుల పాటు 270 ఫొటోలతో ప్రదర్శన నిర్వహించాడు. 2009లో ఫొటోగ్రఫీ సొసైటి ఆఫ్ మద్రాసు వారు నిర్వహించిన ఆలిండియా ఫొటోగ్రఫీ పోటీల్లో 3000 మంది కంటే ముందుకురికి తన "ఎంజాయింగ్ ది బాత్" కు ప్రథమ బహుమతి కొట్టుకొచ్చాడు. క్రియేటివిటీ, కళా హృదయం కలిగిన ఈ నేషనల్ ఫొటోగ్రాఫర్‌ది నల్లగొండ జిల్లా. శ్రీ కృష్ణదేవరాయలు పట్టాభిషేకం జరిగి 500 సంవత్సరాలు అయిన సందర్భంగా హంపిని తన కేనాన్ లెన్స్‌లో నవ్యంగా చూపించాలని ప్రయత్నం చేశాడీ బొమ్మల వెంకన్న.

పుప్పాల కృష్ణమూర్తి, కోదాడ.